RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 8 ఆగస్ట్ 2026 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:22 సంచిక:61

## ఆందోళన వద్దు.. మీకు నేనున్నా:

## ఎంపీలతో మోదీ



ఎన్డీఏలో ఇటీవల చేరిన ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పలు కీలక సూచనలు చేశారు. శుక్రవారం పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం సందర్భంగా 45 మంది ఎంపీలతో దాదాపు గంట పాటు సమావేశమయ్యారు. శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నుంచి ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేరిన ఎంపీలు, తృణమూల్ రెబెల్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. "కొత్త పార్టీ అని ఆందోళన చెందొద్దు. మీకు నేనున్నాను. ఎన్డీఏ కుటుంబంలో ప్రతి వ్యక్తికి గౌరవం, రాజకీయాల్లో అవకాశం ఇస్తాం" అన్నారు. ఎన్డీఏలోని ప్రతి ఎంపీకి తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఎంపీలు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలని.. తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుందని మోదీ పేర్కొన్నారు. ఏ అభివృద్ధి పని కోసమైనా నేరుగా పీఎంఓను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు, యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. వారి కోసం పని చేయాలని తెలిపారు. పార్లమెంట్‌ను 'ప్రజాస్వామ్యానికి సర్వోన్నత దేవాలయం'గా అభివర్ణించారు. దాని చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. లోక్‌సభ చర్చల్లో చురుగ్గా పాల్గొనాలని.. ప్రతిపక్ష సభ్యులతో సత్సంబంధాలు కొనసాగించాలని పేర్కొన్నారు.అమ్మ ఎలా ఉన్నారు..? : ఎంపీలు అందరినీ వ్యక్తిగతంగా పలకరించిన ప్రధాని.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్ క్షేమ సమాచారం గురించి ఎంపీ పార్థ్ పవార్ (ఆమె కొడుకు)ను అడిగి తెలుసుకున్నారు. అమ్మను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పార్థ్ పవార్ తండ్రి.. మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ఏడాది జనవరిలో విమాన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దాంతో ఆ స్థానంలో ఆయన సతీమణి సునేత్రా పవార్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

## ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట

**లీకేజీలను అరికట్టే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ**



హైదరాబాద్ : తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట ఖజానాకు జీఎస్టీ రాబడులను పెంచుకోవడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించడం, తద్వారా పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విస్తృతం చర్చలు జరిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్ డీ బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.

మిగతా 2 లో

## సంక్షోభాలను అవకాశాలను మల్చుకోవాలి...

**అప్పుడే పరిశ్రమలు మరింత బలోపేతం అవుతాయి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పాలిమర్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...**

**సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు ఇవ్వండి**

హైదరాబాద్, ఆగస్టు 7: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులను సవాళ్లుగా కాకుండా కొత్త అవకాశాలుగా మలుచుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. సంక్షోభ సమయాల్లోనే కొత్త సాంకేతికత, నాణ్యత, ఆవిష్కరణలపై పెట్టుబడులు పెట్టే పరిశ్రమలే భవిష్యత్తులో మార్కెట్‌ను శాసిస్తాయని అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



మిగతా 4 లో

హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన హిప్లెక్స్-- 2026 (HIPLEX--Hyde rabad InternationalPlastics Expo-2026) ప్లాస్టిక్స్, పాలిమర్స్, ప్రాసెసింగ్ టెక్నాలజీ, యంత్రాల అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు.

## ఆగస్టు 15 నుంచి ఆసరా పెన్షన్లు

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు మంత్రి పొంగిలేటి**

**పాలనలో రాజకీయాలకు తావులేదు**

**తిరుమలాయపాలెంలో రూ. 7.00 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



మిగతా 2 లో

ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డిగూడెం నుంచి రాకాసితండా వరకు రూ. 2.10 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, రాజారాం నుంచి తుమ్మగూడెం వరకు రూ. 4.50 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే హైదర్ సాయిపేట, పాతర్లపాడు గ్రామాల్లో రూ. 20 లక్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మించనున్న పంచాయతీ భవనాలకు భూమిపూజ నిర్వహించారు.

## త్వరలో డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్...

**పౌరుల డేటా భద్రతకు బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల జారీ**

**రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ డిజిటల్ కనెక్టివిటీ**

**"ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"లో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



త్వరలోనే రాష్ట్రంలో 'డిజిటల్ అసెంబ్లీ', 'డిజిటల్ కౌన్సిల్'ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా... ప్రజల ముంగిటకే చేర్చేలా ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీలకు పాలనలో పెద్ద పీట వేస్తున్నామన్నారు. గవ్ కనెక్ట్ (GOVconnect), ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన "ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాలనలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. డిజిటల్ క్యాబినేట్, 20 ప్రభుత్వ శాఖలను ఒకే తాటిపైకి తెచ్చేలా రియల్ టైమ్ గవర్నమెంట్ డ్యాష్ బోర్డు, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ఛేంజ్, వాట్సాప్ ద్వారా పౌర సేవల డెలివరీ, మీ టికెట్ లాంటి ఎన్నో విప్లవాత్మక సంస్కరణల ద్వారా డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపామన్నారు. పౌరుల డేటా భద్రతకు పెద్దపీట వేసేలా త్వరలోనే బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల జారీకి శ్రీకారం చుడతామన్నారు.
రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు టీ ఫైబర్ ద్వారా హై-స్పీడ్ డిజిటల్ కనెక్టివిటీని అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పౌర సేవలను నేరుగా వారి ఇంటి ముంగిటకే అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిజిటల్ ఆఫీస్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పూర్తిస్థాయిలో పేపర్‌లెస్ అడ్మినిస్ట్రేషన్‌ను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎంవో చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్, మిత్రా సీఈవో ప్రవీణ్ పరదేశి, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎండీ జీవీఎల్ సత్య కుమార్, నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా సీఈవో డా. దేవేష్ త్యాగి, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అడిషనల్ సెక్రటరీ సౌరభ్ కె. తివారీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**ప్రతి నెల 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచితంగా ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ**

**-మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 7: రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ద్వారా తెలంగాణలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెల 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందించనుందని పేర్కొన్నారు.

మిగతా 4 లో

ప్రజాబలం

8 ఆగస్ట్ 2026 శనివారం

# చనిపోయాకా గుర్తుండేలా బ్రతకడమే గొప్ప జీవితం!

## ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే. 25 ఏళ్ల లోపు వయసున్న తరం దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు అనే అవగాహన పెరిగింది. దీంతో ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కూడా జెన్‌జీ కోసం పాకులాడుతుందన్న వార్తలు వస్తున్నాయి. అందుకే యువత వైపు దృష్టి పెట్టిందని చర్చలు జరుగుతున్నాయి. ముంబైలోని నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో జరుగుతున్న ఒక యువ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొనడం ఈ చర్చను మరింత పెంచింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది ఐఐఎంయూఎన్ (ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్). రిషభ్ షా స్థాపించిన ఈ సంస్థ 15 ఏళ్లుగా యువతలో నాయకత్వం, భారతీయ దృక్పథం, ప్రపంచ సమస్యలపై చర్చలు ప్రోత్సహిస్తోంది. ప్రతీ సంవత్సరం యూత్ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థ ఈసారి 100కు పైగా ప్రధాన పట్టణాల నుంచి 15 నుంచి 19 ఏళ్ల వయసున్న వేలాది మంది విద్యార్థులను ఎంపిక చేసింది. నాలుగు రోజుల కార్యక్రమంలో వసతి సౌకర్యాలతో శిక్షణ, చర్చలు జరుగుతాయి. చివరి రోజు మోహన్ భగవత్ జెన్‌జీపై ప్రసంగించి, సంభాషణ జరపడం ప్రత్యేకం. భారత్ భవిష్యత్‌గా పిలిచే యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నిరుద్యోగం, విద్యారంగంలో విపరీతమైన ఖర్చులు, ప్రభుత్వ సంస్థలపై నమ్మకం తగ్గడం వంటి అంశాలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక భారీ కార్యాచరణ చేపట్టింది. క్యాబోల్తీ పబ్లిక్‌పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీజేపీ తన భవిష్యత్ ప్రణాళికలను, జాతీయ కార్యవర్గాన్ని వెల్లడించింది. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో యువతతో మమేకమవ్వడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు, పార్లమెంటు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రచారం నాలుగు అంశాంపై దృష్టి పెట్టింది. దేశంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం అతి పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లలో ఫీజులు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్య అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేడు ఒక వ్యాపారంగా మారి విద్యార్థులపై అప్పుల భారాన్ని మోపుతోందని సీజేపీ ఆరోపించింది. న్యాయవ్యవస్థలో సామాన్యులకు జరుగుతున్న జాప్యం, మీడియా సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల గొంతుకను వినిపించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని దీప్కే పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, ఈ20 ఇంధన విధానం, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి యువతకు అవగాహన కల్పించడం.వచ్చే నెల నుంచి క్యా బోల్తీ పబ్లిక్ ప్రచారం దేశవ్యాప్తంగా ప్రారంభంకానుంది. సీజేపీ బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి యువతతో నేరుగా సంభాషిస్తుంది. వారి ఫిర్యాదులు, అంచనాలు, వారు ఎలాంటి రాజకీయాన్ని కోరుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ పర్యటనలు దోహదపడతాయి. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా ఉచితంగా సీజేపీలో సభ్యులుగా చేరవచ్చు. అయితే సభ్యత్వం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని సీజేపీ స్పష్టం చేసింది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి13 మంది సభ్యులతో కూడిన తొలి జాతీయ కార్యవర్గాన్ని సీజేపీ ప్రకటించింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో- కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ ను నియమించారు. ఈ బృందం గతంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఈ నిరసనలే మలుపుగా మారాయని దీప్కే గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజల గొంతుకను వినిపిస్తూ పాలకులను నిలదీస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీజేపీ తనను తాను ఒక రాజకీయ పార్టీగా పిలుచుకున్నప్పటికీ, అది ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక పబ్లిక్ ప్రెజర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగనుంది. దేశానికి మరో రాజకీయ పార్టీ కంటే నిరంతరం ప్రజల తరఫున పోరాడే ఒక ప్రజా ఉద్యమం అవసరమని అభిజీత్ దీప్కే అభిప్రాయపడ్డారు. " మనం ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో, కాలక్రమేణా మనం కూడా అలాగే మారిపోకుండా ఉండటమే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్" అని దీప్కే తన సహచరులకు హితబోధ చేశారు. మరో వైపు జెన్-జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ పాల్గొన్నారు. 'భారతీయ విధానంలో ప్రపంచాన్ని ఏకం చేయడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జెన్-జీ మనవాళ్లేనని, వారు నిరసనలు చేస్తుంటే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఆందోళనలు చేసినంత మాత్రాన వారు దేశద్రోహులు కాదని, మన భవితని భగవత్ ఉద్ఘాటించారు."ఒకవేళ జెన్- జీ ఆందోళన చేస్తే వారు ఖచ్చితంగా దేశ ద్రోహులు కాదు.. వాళ్లు మన వాళ్లే.. దేశానికి భవిత" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. అయితే, యువత ఆందోళనలు చేయొద్దని తాను చెప్పడం లేదని, ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేయడానికి నిర్దిష్టమైన మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## కన్నేటి వెంకన్న సేవలు చిరస్మరణీయం

### మంత్రి పొంగులేటి

### మంగళగూడెంలో విగ్రహావిష్కరణ.. ఘనంగా ద్వితీయ వర్ధంతి





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:** ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు మరణించక తప్పదని, అయితే చనిపోయిన తర్వాత కూడా సమాజం తలుచుకునేలా, ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా జీవించడమే అత్యున్నతమైన జీవితమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ కన్నేటి వెంకన్న రెండో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకన్న విగ్రహాన్ని మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని కూడా మంత్రి ఆవిష్కరించారు.

పదిమందికీ మేలు చేయడమే అసలైన సంపాదన మంత్రి పొంగులేటి అన్నారు.

మానవ జన్మలో సంపాదించే ఆస్తిపాస్తుల కంటే, నలుగురికి చేసిన సాయం, సంపాదించుకున్న అభిమానమే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కన్నేటి వెంకన్న తన జీవితాంతం ప్రజల కోసమే తపించారని కొనియాడారు. ఏ కష్టం వచ్చినా 'నేనున్నానంటూ' నిలబడ్డారని, అందుకే ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన రూపం విగ్రహమై ఈ ఊరిలో నిలిచిందన్నారు. ఆయన చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కన్నేటి వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి ఆసరా పెన్షన్లు



మొదటి పేజీ తరువాయి

సమగ్ర అభివృద్ధే ధ్యేయం

ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమపాళ్లలో పరుగులు తీయిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చేందుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. తిప్పారెడ్డిగూడెం అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 35.55 కోట్లు, హైదర్ సాయిపేటకు రూ. 37 కోట్లు, పాతర్లపాడుకు రూ. 29.25 కోట్లు, రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. రైతాంగానికి మద్దతు ధరతో పాటు వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్, ఎకరాకు రూ. 6 వేల రైతు భరోసా జమ చేశామని గుర్తుచేశారు.ఇందిరమ్మ ఇళ్లు పారదర్శకం.

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎవరికీ ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ప్రతి సోమవారం క్షేత్రస్థాయి ప్రగతి ఆధారంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే బిల్లులు జమ చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే రెండో విడత ప్రొసీడింగ్స్ అందజేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి నూతన ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్‌మార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట



మొదటి పేజీ తరువాయిముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై అరవింద్ సుబ్రమణియన్ తో చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే దిశగా జీఎస్టీ అధికారులకు ప్రత్యేక ఏఐ ఆధారిత సమాచారంతో ప్రక్రియను సులభతరం చేసే వ్యవస్థను తేనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియతో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ను మెరుగు పరిచేలా టెక్నాలజీ వాడకం ఉంటోందని సుబ్రమణియన్ వివరించారు. ప్రధానంగా భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రేరా, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామాగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాలు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ డేటా తోపాటు మీసేవా, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను సైతం సమీకృతం చేస్తే పరిపాలనలో ఉపయోగపడుతుందని సీఎం చెప్పారు.

ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కమర్షియల్ టాక్స్ & ఎక్సైజ్ సెక్రటరీ రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార భవన్ (FDC) కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఆగస్టు 07: సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని సమాచార భవన్ (FDC కాంప్లెక్స్) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీ ముకుంద్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఉత్సవ ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జాయింట్ డైరెక్టర్లు డి. శ్రీనివాస్, కె. వెంకటరమణ, సి.ఐ.ఈ. రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు సి. రాజారెడ్డి, ఆర్.ఐ.ఈ. జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీఓ అధ్యక్షుడు యేలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవోస్ నాయకులు అనిల్, జితేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలి

## భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిది**

టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ గా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు కృతజ్ఞతలు

జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,కె.సి.వేణుగోపాల్,ఎంపీ ప్రియాంక గాంధీ,పవన్ ఖేరా,సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు

రేవంత్ రెడ్డి ఏం తప్పులు మాట్లాడతారా అని ఎదురు చూసి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి శునకానందం పొందాలని బిఆర్ఎస్ చూస్తోంది

బిఆర్ఎస్ పదేళ్ల పాలనను ప్రజలు మర్చిపోలేదు

.: బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాకు మాత్రమే పరిమితం అయింది

బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలి

గోదావరి,బనకచర్లపై కేంద్రం వెనక్కి తగ్గడం వెనుక రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి ఉంది

బావా,బామ్మర్దులు మరోసారి నీళ్ల పేరుతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి సెంటిమెంట్ ను తెరపైకి తేవాలని చూస్తున్నారు

బావా,బామ్మర్దులు ఇద్దరు దౌర్భాగ్యులు

చంద్రబాబు,రేవంత్ రెడ్డి ఒక్కటే అని విష ప్రచారం చేస్తున్నారు

బిఆర్ఎస్,బీజేపీ చెడు ప్రచారాన్ని తిప్పికొడతాము

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డిపై బురదచల్లడం కేటీఆర్, హరీష్ రావు లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రావడంలో బిఆర్ఎస్ ఫెయిల్ అయింది

నిజాం నవాబులాగా పదేళ్లు కేసీఆర్ పాలన చేశారుప్రజలకు కష్టాలు వస్తే ఆనందం పొందే బుద్ధి కేటీఆర్,హరీష్ రావు మానుకోవాలి

వరుసగా ఐదు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు

సోషల్ మీడియాతో తెలంగాణ ప్రజల్లో విషబీజాన్ని నింపాలని కేటీఆర్,హరీష్ రావు చూస్తున్నారు

రేవంత్ రెడ్డి విద్యార్థులకు వ్యతిరేకం కాదు

విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారుతెలంగాణలో పరీక్ష పేపేర్లు బిఆర్ఎస్ హయాంలోనే లీక్ అయ్యాయి

# మూసీతరంగాలు - సింహవాహినిశతకం ఆవిష్కరణ

## సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మూసీ నది ప్రాశస్త్యము– ఆషాడ బోనాల ఉత్సవాల వైభవ ప్రభావాల ను సమన్వయం చేస్తూ ' మూసి తరంగాలు– సింహవాహిని శతకం' పద్య సంకలనాన్ని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, మూసీ పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వెంకట నరసింహారెడ్డి లు ఆవిష్కరించారు.

శుక్రవారం మాసబ్ ట్యాంక్ మూసి పునర్జీవన సంస్థ కార్యాలయంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్, కవి వరకాల యాదగిరి హైదరాబాద్ నగర సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు బోనాల పండగ విశిష్టతపై 'మూసీతరంగాలు సింహవాహిని శతకం' ను విడుదల చేశారు.

ఆషాడ మాసంలో చారిత్రాత్మక గోల్కొండ కోటలో వెలిసిన శ్రీ జగదాంబిక ఆలయంలో ప్రారంభమైన బోనాలు బల్కంపేట రేణుక ఎల్లమ్మ కళ్యాణం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలు, చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళిఆలయంలో నిర్వహిస్తున్న బోనాల పండుగ వేడుకల విశిష్టతతో నెలరోజుల పాటు కొనసాగే బోనాల సంబరాల వైభవాన్ని పుస్తకంలో అద్భుతంగా విశ్లేషించారని ఈ సందర్భంగా మూసి పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ వెంకట్ నర్సింహారెడ్డి అన్నారు.

హైదరాబాదు నగరంలోని పలు మహంకాళి ఆలయాల్లో జరిగే బోనాల పండగ వేడుకలతో పాటు ఒకప్పుడు హైదరాబాదు నగర ప్రజల జీవనాడి ముచుకుందా నది ప్రవాహ వర్ణన లను సూత్రికరించటం విశేషమ న్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చేపట్టిన మూసీ నది సమూల ప్రక్షాళన ప్రాధాన్యతను పద్యాల రూపంలో ఆకట్టుకునే రీతిలో కవి జర్నలిస్ట్ వరకాల యాదగిరి సాహితీ వర్ణన పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంద న్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ తెలుగు పద్య సాహిత్యాన్ని 'మూసీ తరంగాలు– సింహవాహిని శతకం' ను వెలువరించడం ముదావహం అని వెంకట నరసింహారెడ్డి ప్రశంసించారు.

ఈ సందర్భంగా సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరి కలం నుంచి వార్తలు వ్యాసాలే కాక పద్య సాహిత్యం వెలువడటం విశేషమని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది అభివృద్ధి పనుల ప్రాధాన్యతను విశ్లేషించడంతోపాటు హైదరాబాదు నగర చారిత్రాత్మక సంప్రదాయ బోనాల వేడుకల వైభవాన్ని పుస్తకంలో అద్భుతంగా వర్ణించారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా యాదగిరి తన అనుభవంతో హైదరాబాద్ నగర వారసత్వ సంస్కృతిపై రాసిన చారిత్రాత్మక అంశాలు నేటి తరానికి విజ్ఞాన దాయకంగా ఉంటాయని అన్నారు. సంప్రదాయ సాహిత్యం ను కోరుకునే తెలుగు పాఠకులను 'మూసి తరంగాలు –సింహ వాహినిశతకం' విశేషంగా ఆకర్షిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కవి వరకాల యాదగిరి మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలుగా నిరంతరం మూసి నది ప్రవాహాన్ని పరిశీలించిన అనుభవం, చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలపై ఉన్న ఆసక్తి తో పుస్తకాన్ని వెలువరించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూసి పునర్జీవన సంస్థ డైరెక్టర్ విష్ణువర్ధన్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కవి యాదగిరికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా : రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**పెద్దపల్లి, ఆగస్టు-7, ప్రజాబలం ప్రతినిధి** :రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.




ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల ఉపాధికి గండి

## జైల్‌భరోను విజయవంతం చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు పిలుపు

కారేపల్లి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు దూరమవుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఈ నెల 10న కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగి, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కారేపల్లిలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి, రైతాంగానికి నష్టం కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. కార్మికులకు రక్షణ కల్పిస్తున్న చట్టాలను నాలుగు కార్మిక కోడ్‌లుగా మార్చి వారి హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్‌భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, పేదల ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేసగాని ఉపేందర్, మండల కార్యదర్శి ఎనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, నాగమణి, కమల, రాధ, హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మారుపేర్ల సమస్యను పరిష్కరించండి

## అర్జీ 1 జీఎం ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేపట్టిన సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు




**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు -7, ప్రజాబలం ప్రతినిధి :** సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ఆర్జీ--1 జీఎం కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. సింగరేణి మారుపేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, పదకొండు ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన మారుపేర్ల బాధితులు శుక్రవారం ఆర్జీ--1 జీఎం కార్యాలయం ఎదుట నిరసన దీక్షను ప్రారంభించారు. మొదటి రోజు దీక్ష సందర్భంగా వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు హాజరై బాధితులకు తమ సంఘీభావం మరియు మద్దతు తెలిపారు. దీక్ష ప్రారంభానికి ముందు బాధితులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దీక్షా శిబిరంలో పాల్గొని మాట్లాడారు. తమ సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం తమ గోడును పట్టించుకోవడం లేదని, కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సంకల్పంతోనే నిరవధిక దీక్షను ప్రారంభించామని తెలిపారు. ఈ దీక్షలో లక్కా శ్రావణ్ గౌడ్, పార్తపల్లి హరీష్ యాదవ్, ఉస్మాన్, మోత్కూరి రవికుమార్, ఆవుల రవి తదితర మారుపేర్ల బాధితులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని దీక్షాకారులు డిమాండ్ చేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు7ప్రజాబలం:**ఖమ్మం నగరంలోని బీకే బజార్‌లో గల శ్రీ దిశ హాస్పిటల్స్‌లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.శ్రీ దిశ హాస్పిటల్స్ యాజమాన్యం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.?

# సంక్షోభాలను అవకాశాలను మల్చుకోవాలి...



మొదటి పేజీ తరువాయి

పరిశ్రమల ప్రదర్శనల్లో తనకు యంత్రాలు మాత్రమే కనిపించవని, వాటి వెనుక వేలాది కుటుంబాల జీవనోపాధి, దేశాభివృద్ధికి కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తల సంకల్పం, యువత భవిష్యత్తు కనిపిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పెట్టుబడులు, విస్తరణ, ఆవిష్కరణలను కొనసాగిస్తున్న పరిశ్రమల ఆత్మవిశ్వాసమే భారతదేశ బలమని అన్నారు.

పాలిమర్ రంగం దేశ తయారీ రంగానికి వెన్నెముక

ప్లాస్టిక్స్, పాలిమర్ పరిశ్రమ దేశ తయారీ రంగంలో అత్యంత కీలకమైందని మంత్రి తెలిపారు. గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, వైద్యరంగం, ఔషధ తయారీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆహార ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల రంగాలకు అవసరమైన ముడి పదార్థాలను ఈ రంగమే అందిస్తోందన్నారు.

దేశవ్యాప్తంగా ఈ పరిశ్రమ ద్వారా 50 లక్షల మందికి ప్రత్యక్షంగా, కోటికి పైగా మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని, తెలంగాణలోనే సుమారు రెండు లక్షల మంది జీవనోపాధి ఈ రంగంపై ఆధారపడి ఉందని వివరించారు. పాలిమర్ రంగం అభివృద్ధి చెందితే తయారీ రంగం విస్తరిస్తుందని, దాంతో ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు.

మందగమనం తాత్కాలికమే... పరిశ్రమల ధైర్యం శాశ్వతం

గత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, పాలిమర్ ధరల అస్థిరత, రవాణా, విద్యుత్ వ్యయాల పెరుగుదల, కార్మికుల కొరత వంటి అంశాలు పరిశ్రమపై ప్రతికూల ప్రభావం చూపాయని మంత్రి పేర్కొన్నారు. దేశ జీడీపీ వృద్ధికి సమాంతరంగా అభివృద్ధి చెందే పాలిమర్ రంగం గత ఏడాది కేవలం 2.4 శాతం వృద్ధిని మాత్రమే నమోదు చేసిందన్నారు. పీవీసీ పైపులు, హెచ్‌డీపీఈ పైపులు, ఆటోమొబైల్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తుల్లో మందగమనం కనిపించినప్పటికీ పరిశ్రమల్లో విశ్వాసం ఏమాత్రం తగ్గలేదని అన్నారు.

హిప్లెక్స్--2026కు లభించిన విశేష స్పందనే దేశ పారిశ్రామిక రంగం భవిష్యత్తుపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. చరిత్ర చెబుతున్నదేమిటంటే... సంక్షోభ సమయాల్లోనే గొప్ప పరిశ్రమలు ఆవిర్భవిస్తాయని వ్యాఖ్యానించారు.

సమగ్ర ప్రతిపాదనలు ఇవ్వండి... ప్రభుత్వం పరిశీలిస్తుంది

పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐపీఎంఏ(AIPMA: All India Plastics Manufacturersμ Association), టాప్మా (TAA PMA: The Andhra Pra de sh Plastics Manu facturers Association), ఐపీఐ ( IPI: Indian Plastics Institute) వంటి పరిశ్రమల సంఘాలు విధానపరమైన అంశాలు, మౌలిక సదుపాయాల అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు అందిస్తే ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి విధానపరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలతో నిరంతర సంప్రదింపులే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

పాలిమర్ రంగంలోనూ తెలంగాణకు అగ్రస్థానం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ దేశంలోనే పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సాధించిన విజయాలను పాలిమర్ రంగంలోనూ పునరావృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ ప్రాసెసింగ్, ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్, మెడికల్ ప్లాస్టిక్స్, ప్యాకేజింగ్ టెక్నాలజీలు, పాలిమర్ కాంపౌండింగ్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ, ఈవీ విడిభాగాలు, ఎలక్ట్రానిక్స్ తయారీ, బయో ఆధారిత పాలిమర్ల రంగాల్లో తెలంగాణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

2030 నాటికి 20 లక్షల టన్నుల వినియోగ లక్ష్యం

ప్రస్తుతం తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి సుమారు 13 లక్షల టన్నుల పాలిమర్ వినియోగం ఉందని, ప్రభుత్వం--పరిశ్రమలు సమన్వయంతో పనిచేస్తే 2030 నాటికి ఇది 20 లక్షల టన్నులకు పైగా చేరుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అవసరమైన మౌలిక వసతులు, నైపుణ్య మానవ వనరులు, పారిశ్రామిక వాతావరణం తెలంగాణలో ఉన్నందున దేశంలోనే ప్రముఖ పాలిమర్ తయారీ, ప్రాసెసింగ్ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలని పేర్కొంటూ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలను అనుసరించే పరిశ్రమలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఒడిదుడుకులు శాశ్వతం కావని, అవి ముగిసిన తర్వాత వచ్చే వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తెలంగాణ పరిశ్రమలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులు కొనసాగిస్తూ ఉపాధి అవకాశాలను సృష్టించాలని, ప్రతి అడుగులోనూ తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు అండగా నిలుస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రదర్శనలో 550కు పైగా ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు, అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శించనుండగా, భారత్‌తో పాటు విదేశాల నుంచి 50,000కు పైగా వ్యాపార సందర్శకులు హాజరుకానున్నారు. ఈ ప్రదర్శనలో గుజరాత్‌కు చెందిన సుమారు 160 కంపెనీలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన 110 ఎగ్జిబిటర్లు, అలాగే చైనాకు చెందిన దాదాపు 40 కంపెనీలు పాల్గొంటున్నాయి.

ప్రారంభ కార్యక్రమంలో టాప్మా అధ్యక్షుడు నరేంద్ర బద్వా, హిప్లెక్స్ కన్వీనర్ మీలా జయదేవ్, ఏఐపిఎమ్ ఏ ఉపాధ్యక్షుడు వెన్నం అనిల్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమం అమలుకు ప్రతి నెల సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డిలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలోని మిగిలిన 32 జిల్లాల్లోనూ అదే రోజు ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.


"స్వతంత్ర భారతదేశంలో అత్యంత సమర్థవంతమైన ఆహార భద్రతా కార్యక్రమాల్లో ఒకటైన ఈ మహత్తర కార్యక్రమంలో చిన్న పాత్ర పోషించడం ఆనందదాయకంగా ఉందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున జరిగే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ స్మార్ట్ రేషన్ కార్డులను పొందేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని స్పష్టం చేశారు.

# టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు





తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బోనాల మహోత్సవాన్ని టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈరోజు (07-08-2026) వివిధ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ కార్యాలయాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా క్రింది శాఖలలో బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి.

సమాచార ‍& పౌర సంబంధాల శాఖ మసాబ్ ట్యాంక్

డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ , లక్డీకాపూల్

టెక్నికల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ & ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ (విద్యాభవన్), నాంపల్లి

ఈ కార్యక్రమానికి టీ.ఎన్.జి.ఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మరం జగదీశ్వర్ అన్న గారు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కాటుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సెంట్రల్ యూనియన్ నాయకులకు, యూనిట్ అధ్యక్షులకు, సిటీ కార్యవర్గ సభ్యులకు మరియు ఉద్యోగులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ బోనాల వేడుకలలో వివిధ శాఖల యూనిట్ అధ్యక్షులు:

దీపక్ కుమార్ -- అధ్యక్షులు, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖ

శ్రావణ్ కుమార్ -- అధ్యక్షులు, టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖ

కృష్ణస్వామి -- అధ్యక్షులు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ

జితేందర్ -- అధ్యక్షులు, సమాచార & పౌర సంబంధాల శాఖ

-- , స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ

అదేవిధంగా హైదరాబాద్ సిటీ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు నాగరాజ్ వెంకటేష్, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి స్వస్తిక, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, విజయ్, అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేయడంలో విశేషంగా కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు.

కాటుకూరి శ్రీకాంత్ అధ్యక్షులు టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ -- హైదరాబాద్ సిటీ బ్రాంచ్

## కలెక్టరేట్ ను ముట్టడించిన బీసీ విద్యార్థి సంఘాలు

హైదరాబాద్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడించింది. లక్డికపుల్ రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో కలెక్టరేట్ కార్యాలయంలో ముందు నాయకులు బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు పగిళ్ళ సతీష్ , బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్ లు మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయలనే కుట్రను ముఖ్యమంత్రి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని , 10 వేల ర్యాంక్ నిబంధనను ఎత్తివేయలన్నారు. ఆగస్టు 15 వరకు 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోతే , ముఖ్యమంత్రి ఇంటిని వేలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని వారు హెచ్చరిం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడించింది.

## పల్నాడులో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకుడి దారుణ హత్య



పల్నాడు రెంటచింతల మండలం రెంటాలలో దారుణ ఘటన చోటుచేసుకుంది.. వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకుడు నవులూరి చెన్నారెడ్డిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత దారుణంగా నరికి చంపారు.శుక్రవారం తెల్లవారుజామున దారుణ ఘటన చోటుచేసుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి కుమారుడు నవులూరి చెన్నారెడ్డి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యారు.గ్రామ సమీపంలో చెన్నారెడ్డిని అత్యంత దారుణంగా గొంతు కోసి హత్య చేసినట్లు సమాచారం. సంఘటన స్థలంలో ఆధారాలు దొరకకుండా ఉండేందుకు దుండగులు కారం చల్లిన ఆనవాళ్లు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే దీనిపై పోలీసులు అధికారికంగా ధృవీకరణ ఇవ్వాల్సి ఉంది.ఈ హత్య రాజకీయ కోణంలో జరిగిందా, లేక వ్యక్తిగత లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే అంశాలపై ప్రస్తుతం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళన వాతావరణం నెలకొంది.

## వర్షాలకు గుడిసె నేలమట్టం.. తప్పిన ప్రాణాపాయం



కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గెళ్ళ చంద్ర మొగిలికి చెందిన గుడిసె పూర్తిగా తడిసి కూలి నేలమట్టమైంది. గుడిసె కూలిన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నప్పటికీ, అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పింది. ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు వేముగంటి శ్రావణ్ రెడ్డి, 4వ వార్డు సభ్యులు వేముగంటి మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ విషయాన్ని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎండిపోతున్న పంటలు... ఎల్ నినో ప్రభావం..

ఒంగోలు, ఆగస్టు 7, మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో నిమ్మసాగు ఎక్కువగా ఉంది. మార్కాపురం, కనిగిరి, వైపాలెం, గిద్దలూరు, దర్శి, కొండేపి, కందుకూరు నియోజకవర్గాల్లో 4 వేల హెక్టార్లలో సాగుచేస్తుండగా.. కేవలం కనిగిరి ప్రాంతంలోనే 2 వేల హెక్టార్లు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం నిమ్మసాగుపై చూయించింది. ఆగస్టు రెండో వారం వస్తున్నా ఇప్పటి వరకు చినుకు జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడకపోతే నిమ్మ చెట్లు ఎండిపోయే ప్రమాదం ఉంది.రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉందంటే అది పశ్చిమ ప్రకాశమే.. ప్రస్తుత మార్కాపురం జిల్లా. వ్యవసాయం మినహా మరేయితర పరిశ్రమలు లేని ఏకైక జిల్లా మార్కాపురం. వ్యవసాయం కూడా కేవలం వర్షాల మీద మాత్రమే ఆధారపడాలి. వర్షాలు పడితేనే ఇక్కడ ప్రజలకు పంటలైనా, నీళ్లైనా.. ఏదైనా వర్షమే ఆధారం. ఎలాంటి పంట కాల్వలు లేని జిల్లా కూడా మార్కాపురమే! గతేడాది మొంథా తుఫాను పుణ్యమా అంట వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండి నీటికి ఇబ్బంది లేకుండా ఉంది. కానీ, ఈ ఏడాది ఆగస్టు మొదటి వారం గడుస్తున్నా కనీసం చినుకు కూడా లేదు. ఈ ఎల్‌నినో ప్రభావం రైతులపై ఎక్కువగా పడింది.మార్కాపురం జిల్లాలో బోరు కింద పండించే పంటలు కంటే వర్షాల మీద ఆధారపడి పండేంచేవే ఎక్కువ. హార్టికల్చర్ కింద మాత్రం కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల్లో నిమ్మ సాగు మాత్రం కొన్ని ప్రాంతాల్లో ఉంది. ఇప్పుడు ఆ నిమ్మ సాగు కూడా ప్రమాదంలో పడింది. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్‌కు నిమ్మకాయలు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. రోజుకు కొన్ని వందల బస్తాలను రైతులు ఎగుమతి చేస్తుంటారు.గతేడాది మొంథా తుఫాను తర్వాత చెప్పుకోదగ్గ వర్షాలు ఇప్పటి వరకు నమోదుకాలేదు. ఎండలు ఎక్కువగా నమోదు కావడం, వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. దాంతో కనిగిరి వ్యవసాయ సబ్ డివిజిన్ పరిధిలోని నిమ్మ తోటలు ఎండిపోతున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సీఎస్‌పురం, పామూరు, పీసీపల్లి మండలాల్లో రెండు వేల హెక్టార్లలో నిమ్మసాగు చేస్తున్నారు. ఏటా జూలై చివరి వారం నుంచి అయినా ఈ ప్రాంతంలో వర్షాలు నమోదయ్యేయి. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు చినుకు జాడే లేదు. దాంతో ఎండల ధాటికి నిమ్మకాయలు గిడసబారిపోతున్నాయి. కాయ పరిమాణం కూడా తక్కువగా ఉంటుంది. ఈ కారణంతో రూ. 80 నుంచి రూ. 100 పలకాల్సిన నిమ్మ ధర రూ. 50కు మించి పెరగడం లేదు. వర్షాలు పడకపోతే ఈ ఏడాది నిమ్మ చెట్లు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి వస్తాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# మూడు దేశాలకు ఎగిరిపోవచ్చు... రెడీ అయిన భోగాపురం

విజయనగరం, ఆగస్టు 7, భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆగస్టు 16వ తేదీ నుంచి తొలి అంతర్జాతీయ విమానం ఎగరనుంది. ఆగస్టు 16న రాత్రి 11:05 గంటలకు స్కూట్ ఎయిర్‌లైన్స్ విమానం భోగాపురం రన్‌వేపై దిగి.. 12:05 గంటలకు సింగపూర్ బయల్దేరనుంది. అదేవిధంగా భవిష్యత్‌లో విశాఖపట్నం నుంచి వెళ్లే అంతర్జాతీయ విమాన సర్వీసులను ఇకపై భోగాపురానికి మళ్లించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి భోగాపురానికి మరిన్ని అంతర్జాతీయ సర్వీసులు పెరిగే అవకాశం ఉంది.అంతర్జాతీయ స్థాయిలో నిర్మించి, అట్టహాసంగా ప్రారంభించిన భోగాపురం అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం నుంచి విమానాలు ఎగిరేందుకు సిద్ధమయ్యాయి. ప్రయాణికులతో మొదటి అంతర్జాతీయ సర్వీసు ఎగరనుంది. వాణిజ్య సర్వీసుల్లో తొలి విమానాన్ని సింగపూర్‌కు నడపనున్నారు. ఆగస్టు 16న రాత్రి 11:05 గంటలకు స్కూట్ ఎయిర్‌లైన్స్ విమానం భోగాపురం రన్‌వేపై దిగుతుంది. గంట తర్వాత 12:05 గంటలకు సింగపూర్ బయల్దేరుతుంది.విశాఖ నుంచి ఇతర దేశాలకు నడుపుతున్న కనెక్టింగ్ సర్వీసులు ఇకపై భోగాపురం నుంచే వెళ్లనున్నాయి. ప్రస్తుతం విశాఖ నుంచి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలు రోజుకు 30 - 32 విమానాలు నడుపుతున్నాయి. ఈ సర్వీసులన్నీ 16 నుంచి భోగాపురానికి బదిలీ అవుతాయి. ఇందులో హైదరాబాద్‌కు ఐదు, విజయవాడకు నాలుగు, బెంగళూరుకు రెండు, అదనంగా సోమ, మంగళ, బుధ, శనివారాల్లో ప్రత్యే విమనా సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.ఎయిర్ ఇండియా అక్టోబర్ 24 వరకు నడిచే సర్వీసుల షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఇండిగో సహా మరికొన్ని ఎయిర్ లైన్స్ తమ కొత్త టైమ్ టేబుల్‌ను త్వరలోనే ప్రకటించనున్నాయి. ఈ ఏడాది కొంచెం తక్కువ సర్వీసులే భోగాపురం నుంచి వెళ్తాయని, వచ్చే ఏడాది జనవరి నుంచి సర్వీసులు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కోవిడ్‌కు ముందు వరకూ విశాఖ నుంచి ఆరు అంతర్జాతీయ సర్వీసులు నడిచేవి. ప్రస్తుతం సింగపూర్‌కు మాత్రమే స్కూట్ ఎయిర్ లైన్స్ సంస్థ సోమ, బుధ, శుక్ర, శనివారాల్లో సర్వీసులు నడుపుతోంది. గతంలో అబుదాబి - యూఏఈకి నాలుగు రోజులు ఇండిగో సంస్థ సేవలు అందించేది. ఇప్పుడు నిలిచిపోయిన సర్వీసులను భోగాపురం నుంచి మళ్లీ పునరుద్ధరించేందు విమానయాన మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.భోగాపురం నుంచి విమాన సర్వీసులు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ఘనంగా ప్రారంభించారు. అల్లూరి సీతారామ రాజు పేరు మీద నిర్మించిన ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల భవిష్యత్‌ను మార్చేలా మారుతుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆ ఐదుగురు మంత్రుల మార్పు తప్పదా...

తిరుపతి, ఆగస్టు7, ఏపీ మంత్రివర్గ విస్తరణ పై రకరకాల ప్రచారం నడుస్తోంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్న తరుణంలో తప్పకుండా విస్తరణ జరుపుతారన్న ప్రచారం ఊపందుకుంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే సంక్రాంతికి అటు ఇటుగా విస్తరణ జరిగే అవకాశం ఉంది. అయితే ఓ ఐదుగురు మంత్రులపై కత్తి వేలాడుతోంది అనేది జరుగుతున్న ప్రచారం. ఏపీ మంత్రివర్గ విస్తరణ పై రకరకాల ప్రచారం నడుస్తోంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్న తరుణంలో తప్పకుండా విస్తరణ జరుపుతారన్న ప్రచారం ఊపందుకుంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే సంక్రాంతికి అటు ఇటుగా విస్తరణ జరిగే అవకాశం ఉంది. అయితే ఓ ఐదుగురు మంత్రులపై కత్తి వేలాడుతోంది అనేది జరుగుతున్న ప్రచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ లోగా మొత్తం ఎన్నికలను పూర్తి చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అది జరిగిన తరువాత మంత్రివర్గ విస్తరణ జరగనుంది అనేది పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తున్న మాట. ప్రధానంగా ఓ ఐదుగురు మంత్రులు మార్పు ఉంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. వారి పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియర్లతో కూడిన మంత్రివర్గం ఏర్పాటవుతుందని అంతా భావించారు. కానీ ఆ అంచనాలు తప్పుతూ.. జూనియర్లతో మంత్రివర్గం ఏర్పాటు చేశారు చంద్రబాబు. క్యాబినెట్లో ఉన్న 24 మందిలో పదిమంది కొత్తగా అసెంబ్లీకి ఎన్నికైన వారే. అయితే క్యాబినెట్ కూర్పుతో సీనియర్లు అసంతృప్తికి గురవుతారని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఈ జూనియర్ మంత్రుల టీం పనితీరు ఆశాజనకంగా లేదన్న అభిప్రాయం చంద్రబాబులో ఉంది. ప్రారంభంలో గట్టిగానే హెచ్చరికలు జారీ చేయడంతో అందరూ గాడిలో పడ్డారు. కానీ ఓ ఐదుగురు మంత్రులు మాత్రం ఇంకా పని తీరు పరంగా వెనుకబడి ఉన్నారు. ఆపై రాజకీయంగా కూడా సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటు న్నారు. అందుకే వారిని మార్చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.ప్రభుత్వం వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని చూస్తోంది. డిసెంబర్ లోగా దాదాపు ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముందుగా నిర్వహించాలని.. తరువాత పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని.. చివరిగా ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు ఉండగా మంత్రివర్గ విస్తరణ చేపట్టడం అంత సహేతుకం కాదు అనేది ఒక అభిప్రాయం. అందుకే సంక్రాంతి తర్వాత.. వేసవి లోపల మంత్రివర్గ విస్తరణ చేపడతారని తెలుస్తోంది. అయితే ఐదుగురు మంత్రులను తొలగించి సీనియర్లకు ఛాన్స్ ఇస్తారని కూడా టాక్ నడుస్తోంది. ఫైల్ క్లియరెన్స్ చేయడంలోనూ.. ప్రతిపక్షాన్ని ధీటుగా ఎదుర్కోవడంలోనూ కొందరు మంత్రులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అటువంటి వారిని చంద్రబాబు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ వస్తున్నారు. కానీ వారి వైఖరిలో ఎటువంటి మార్పు లేదు. అందుకే విస్తరణలో వారి మార్పు అనివార్యమని తెలుస్తోంది.

# 482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు మోడీ టూర్ పై రాజ్యసభలో కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 7, భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు. దీని కోసం 55. 83 కోట్లు ఖర్చు చేశారు. 2023లో ఆరు దేశాల్లో పర్యటనకు అయిన ఖర్చు 93. 63 కోట్లు. 2024లో 109.51 కోట్లు ఖర్చు చేసి 11దేశాల్లో పర్యటించారు. 2025లో 187.83 కోట్లతో 11 పర్యటనలు చేశారు. 2026 జూన్ వరకు ఆరు పర్యటనలు చేశారు. దీని కోసం చేసిన ఖర్చు 187.33 కోట్లు. మొత్తంగా ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్2025 వరకు ప్రధాని మొత్తంగా 38 పర్యటనలు చేశారు. ప్రధాని పర్యటనలు కేవలం దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకే పరిమితం కాలేదని, అవి ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ పర్యటనల సందర్భంగా కుదుర్చుకున్న ఎంవోయూలు వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని వెల్లడించింది. అయితే ఈ లెక్కలను విశ్లేషించేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రధాని పర్యటనల ఖర్చుకు, వచ్చిన పెట్టుబడులకు మధ్య చూపిస్తున్న కేవలం ఒక పోలిక మాత్రమే. వచ్చిన పెట్టుబడులన్నీ నేరుగా ప్రధాని పర్యటన ద్వారా వచ్చినవని ప్రభుత్వం ఎక్కడా నేరుగా చెప్పలేదు. విదేశీ పెట్టబడులు అనేది దేశ ఆర్థిక విధానాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక గమనంపై కూడా ఆధారపడి ఉంటాయి.

# జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

న్యూఢిల్లీ, ఆగస్టు 7, అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది.అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది.మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

### నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి,బ్రిడ్జి ల నిర్మాణానికి భారీ మొత్తంలో నిధులు మంజూరు

హనుమకొండ: ఆగష్టు 7. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. నియోజకవర్గ పరిధిలో గ్రామీణ రహదారులు, వంతెనలు, క్రాస్ డ్రైనేజ్ పనుల అభివృద్ధికి మొత్తం రూ.33.70 కోట్ల వ్యయంతో 28 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ ఒ గ్రామీణాభివృద్ధి (రోడ్లు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.425, తేదీ 06-08-2026ను జారీ చేసింది. ఈ నిధులతో సిద్ధిపేట, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల పరిధిలోని పలు గ్రామాల్లో క్రాస్ డ్రైనేజ్ పనులు, వంతెనల నిర్మాణం, రక్షణ గోడలు, లో-లెవల్ కాజ్వేలు, స్లాబ్ కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నారు. ఇందులో సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో మొత్తం 15 పనులకు రూ.15 కోట్లు మంజూరు చేశారు. వీటిలో కోహెడ మండలంలో 10 పనులకు రూ.7.20 కోట్లు, హుస్నాబాద్ మండలంలో 2 పనులకు రూ.3.50 కోట్లు, అక్కన్నపేట మండలంలో 3 పనులకు రూ.4.30 కోట్లు కేటాయించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో మొత్తం 5 పనులకు రూ.7.70 కోట్లు మంజూరు చేశారు. ఇందులో భీమదేవరపల్లి మండలంలో 4 పనులకు రూ.6.20 కోట్లు, ఎల్కతుర్తి మండలంలో ఒక పనికి రూ.1.50 కోట్లు కేటాయించారు.అలాగే కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో మొత్తం 8 పనులకు రూ.11 కోట్లు మంజూరు చేశారు.

# లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

విజయవాడ, ఆగస్టు 7,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్టులకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

# సక్సెస్ బాటలో మెగా ఫ్యామిలీ హీరోలు

హైదరాబాద్, ఆగస్టు 7, మెగా ఫ్యామిలీ హీరోలందరు వరుసగా సక్సెస్ ల బయపడుతున్నారు. ఇక అదే రీతిలో వరుణ్ తేజ్ సైతం సక్సెస్ ట్రాక్ ఎక్కాలనే తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. అందులో భాగంగానే 'కొరియన్ కనకరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా ఎలా ఉంది సగటు ప్రేక్షకుడిని మెప్పించిందా? మెగా ఫ్యామిలీ హీరోలందరు వరుసగా సక్సెస్ ల బయపడుతున్నారు. ఇక అదే రీతిలో వరుణ్ తేజ్ సైతం సక్సెస్ ట్రాక్ ఎక్కాలనే తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. అందులో భాగంగానే 'కొరియన్ కనకరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా ఎలా ఉంది సగటు ప్రేక్షకుడిని మెప్పించిందా? లేదా అనే విషయాన్ని మనం ఒకసారి తెలుసుకుందాం?కనకరాజు అనంతపురంలోని ఒక ఏరియాలో భజన బృందాన్ని నడుపుకుంటూ డబ్బులు సంపాదిస్తుంటాడు. ఇక ఈ క్రమంలోనే తన అన్న అయిన అవసరాల శ్రీనివాస్ సింగపూర్ లో బిజినెస్ పెట్టడానికి 10 లక్షల రూపాయలు కావాలంటే తన అన్న బిజినెస్ కోసం కనకరాజు వల్ల అమ్మ నాన లను ఒప్పించి సునీల్ దగ్గర వాళ్ల ఇల్లు తాకట్టు పెట్టి ఆ డబ్బులు ఇచ్చి అతన్ని సింగపూర్ కి పంపిస్తాడు? అలాగే కనకరాజు కి కోపం ఎక్కువగా ఉండటం తో సునీల్ వాళ్ల మనిషిని కొడతాడు. సునీల్ తో గొడవ పెట్టుకుంటాడు. అలాగే కనకరాజు రోజు మందు తాగడానికి ఏదో ఒక కారణాన్ని వెతుకుంటాడు. కనకరాజు తన ఫ్రెండ్ సత్య తో కలిసి రోజు వైన్స్ లో మధు తాగుతాడు.ఒక రోజు బార్ లో ఫైట్ జరుగుతున్నప్పుడు ఒక కొరియన్ గ్యాంగ్ స్టర్ అస్థికలు ఉన్న బాటిల్ లో కనకరాజు మందు కలుపుకొని తాగుతాడు. దాంతో అప్పటి నుంచి ఆ కొరియన్ గ్యాంగ్ స్టర్ ఆత్మ కనకరాజు బాడిలోకి వస్తుంది? దీనివల్ల కనకరాజు కి తెలియకుండానే చాలా దారుణాలు చేస్తుంటాడు. ఇక ఇలాంటి క్రమంలోనే కనకరాజు బాడీ నుంచి ఆ ఆత్మ ను ఎలా వేరు చేశారు. కనకరాజు వాళ్ల అన్నయ్య ఎక్కడ ఉన్నాడు అనేది తెలియాలంటే మీరు ఈ సినిమా చూడాల్సిందే?

దర్శకుడు మేర్లపాక గాంధీ మొదటి నుంచి కథను ఎంటర్ టైన్ మెంట్ వే లోనే తీసుకెళ్లాడు. ఒక ఆత్మ ద్వారా కనకరాజు కొరియన్ కనకరాజు ఎలా అయ్యాడు అనే పాయింట్ పేపర్ మీద ఉన్నప్పుడు ఇంట్రెస్టింగ్ గానే అనిపించినప్పటికి దానిని స్క్రీన్ మీద అంత ఎఫెక్టివ్ గా ప్రజెంట్ చేయలేకపోయాడు? చాలా వరకు ఫస్ట్ హాఫ్ బోరింగ్ గా సాగింది. ఇక సెకండాఫ్ అయితే ఎప్పుడై పోతుందా అనిపించింది. నిజానికి సత్య కామెడీ మధ్యలో కొంచెం రిలాక్సేషన్ ఇస్తుందేమో అనుకుంటే అది కూడా ప్రపర్ గా వర్కౌట్ కాలేదు?ఇక క్లైమాక్స్ గురించి మాట్లాడుకోకపోవడమే బెటర్? అది ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఆత్మ లతో ఫైట్ పెట్టారు. ఏంటబ్బా ఈ రోజుల్లో కూడా అలాంటి సిల్లీ ఫైట్స్?అయిన కాన్సెప్ట్ ప్రకారం ఆత్మ రావడం ఏంటి అవి ఫైట్స్ చేసుకోవడం ఏంటి? కనకరాజు చనిపోయాక మళ్ళీ బతకడం ఏంటి? ఇవన్నీ చాలా ఆర్టిఫిషియల్ గా ఏదో జరగాలి. కాబట్టి జరుగుతుంది అంతే తప్ప పెర్ఫెక్ట్ లాజికల్ గా మాత్రం వర్కౌట్ చేయలేదు? చాలా రొటీన్ టెంప్లేట్ లో సినిమా సాగింది. ఎంటైర్ సినిమాలో హైలెట్ సీన్స్ ఏమున్నాయి అని ఆలోచిస్తే ఒక్కటి కూడా దొరకడం లేదు?చాలా పూర్ రైటింగ్ ఉంది. మ్యూజిక్ ఒకే అనిపించింది. ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ బాగుంది. ఇంటర్వెల్ సీన్ లో బ్యాగ్రౌండ్ స్కోర్ పర్లేదు అనిపించేలా ఉంది?సెకండాఫ్ లో ఆ కొరియన్ దయ్యం గాడు రావడమేంటి వాడు చేసే రచ్చ రచ్చ ను మనమెందుకు భరించాలి అనేంత చిరాకు పుడుతుంది..

ఇక హీరోయిన్ పాత్ర కి పెద్దగా ఇంపార్టెన్స్ అయితే ఏమీ లేదు. ఏదో సినిమాలో ఉంది కదా అంటే ఉంది అంతే తప్ప పర్టికులర్గా సినిమా ఎప్పుడు కూడా డిపెండ్ అయి ముందుకు సాగలేదు? కామెడీ సన్నివేశాలు సిచువేషన్ కి తగ్గట్టుగా అంత పర్ఫెక్ట్ గా సెట్ అవ్వలేదనే చెప్పాలి?

ఆర్టిస్టుల పర్ఫామెన్స్?

ఈ సినిమాలో వరుణ్ తేజ్ పక్కా విలేజ్ కుర్రాడిలా కనిపించడానికి చాలా బాగా కష్టపడ్డాడు. అలాగే కొరియన్ వ్యక్తి ఆత్మ కనకరాజు బాడీ లోకి వచ్చినప్పుడు వరుణ్ తేజ్ యాక్టింగ్ చాలా బాగుంది? అలాగే సత్య గురించి చెప్పాలి అంటే ఆయన పెర్ఫెక్ట్ తన కామెడీ టైమింగ్ ను ఫాలో అవుతూ చాలా మంచి కామెడీ చేశాడు? మిగతా ఆర్టిస్టులందరు తమ పాత్ర పరిధి మేరకు ఒకే అన్నారు?

టెక్నికల్ అంశాలు?

సినిమాలో విజువల్స్ కొన్ని బాగున్నాయి? బ్యాగ్రౌండ్ స్కోర్ బాగుంది?సాంగ్స్ విషయంలో ఇంకొంచెం స్పెషల్ కేర్ తీసుకుంటే బాగుండేది?ప్రొడక్షన్ వాల్యూస్ కూడా బాగున్నాయి?ఎడిటింగ్ వర్క్ ఇంకొంచెం షార్ప్ గా ఉంటే బాగుండేది? ఈ మూవీలో అంత పెద్ద లెంత్ ఉన్న సీన్స్ అవసరం లేదు? వాటిని ఇంకొంచెం ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది?

ప్లస్ పాయింట్స్?

వరుణ్ తేజ్ యాక్టింగ్

సత్య కామెడీ సీన్స్

మైనస్ పాయింట్స్

రొటీన్ ఆత్మ కథ

సెకండాఫ్ టోటల్ గా డల్ అయింది?

క్లైమాక్స్ లో అదంతా అవసరం లేదు?

# సరళా సాగర్ ప్రాజెక్టు...

వరంగల్, ఆగస్టు 7, తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది.1940 చివరలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు ఈ ప్రాజెక్టును రూపొందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో సైఫన్ టెక్నాలజీని చూసిన తర్వాత, దానిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించారు. తల్లి సరళాదేవి పేరు మీద ఈ ఆనకట్టకు పేరు పెట్టారు. 1949లో పునాదులు వేయబడి 1959లో పూర్తయిన ఈ ప్రాజెక్టు స్వాతంత్ర్యానంతర కాలంలోనే సాగునీటి రంగంలో కొత్త మార్గం చూపింది. ఇది కేవలం నీటి నిల్వ కాకుండా, మానవ ప్రమేయం లేని ఆటోమేటిక్ వ్యవస్థగా రూపొందింది.సాధారణ ఆనకట్టల్లో గేట్లు తెరిచి మూయాల్సి వస్తుంది. కానీ ఇక్కడ క్యూ ఆకారంలోని గొట్టాలు (సైఫన్లు) అమర్చబడ్డాయి. ఇవి ఫిజిక్స్‌లోని వాక్యూమ్ సూత్రం మీద ఆధారపడి పనిచేస్తాయి. డ్యాంలో నీటి మట్టం నిర్ణీత స్థాయిని దాటగానే గొట్టాల్లోకి నీరు చేరుతుంది. మరింత పెరిగితే గాలి పూర్తిగా బయటకు వెళ్లి శూన్యత ఏర్పడుతుంది. ఆ ప్రెజర్ తేడా వల్ల నీరు వేగంగా కిందకు లాగబడి నదిలోకి ప్రవహిస్తుంది. నీటి మట్టం తగ్గగానే గాలి తిరిగి ప్రవేశించి ప్రవాహం ఆగిపోతుంది. ఇలా గేట్లు, మోటార్లు లేదా మానవ నియంత్రణ అవసరం లేకుండా పూర్తి స్వయంచాలకంగా నడుస్తుంది.ఆసియాలో ఇలాంటి సైఫన్ వ్యవస్థ ఉన్న ప్రాజెక్టుల్లో ఇది రెండోది. చిన్న సామర్థ్యం (సుమారు 0.5 టీఎంసీ) ఉన్నప్పటికీ, వేల ఎకరాల సాగుకు మద్దతు ఇస్తూ స్థిరమైన నీటి నిర్వహణకు ఉదాహరణగా నిలుస్తోంది. సుమారు 4,500 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు స్థానిక రైతులకు జీవనాధారంగా మారింది. వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను నిర్ధారించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచింది. ఇలాంటి సహజ ఆధారిత పరిష్కారాలు నేటి కాలంలో మరింత అవసరం. వాతావరణ మార్పులు, విద్యుత్ కొరత, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సరళా సాగర్ లాంటి మోడళ్లు స్ఫూర్తినిస్తాయి.ఈ వ్యవస్థ గురుత్వాకర్షణ, వాతావరణ పీడనం, శూన్యత వంటి ప్రాథమిక సూత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. నీరు పైనుంచి కిందకు ప్రవహించే సహజ ధోరణిని నియంత్రించడం ద్వారా వరద నీటిని సురక్షితంగా విడుదల చేస్తుంది. ఇది పర్యావరణపరంగా కూడా లాభదాయకం. విద్యుత్ వినియోగం లేకపోవడం, యంత్రాల నిర్వహణ ఖర్చు తగ్గడం, దీర్ఘకాలిక మన్నిక పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఆధునిక ఇంజనీర్లు ఈ సాంకేతికతను చూసి ఆశ్చర్యపోవడం సహజం, ఎందుకంటే ఇప్పటి అధునాతన సెన్సార్లు, కంప్యూటర్ నియంత్రణలు లేకుండానే దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తోంది.సరళా సాగర్ కేవలం ఒక ఆనకట్ట కాదు. ఇది మానవ ఆలోచన, ప్రకృతి శక్తుల సమన్వయానికి ప్రతీక. విదేశీ సాంకేతికతను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి, దీర్ఘకాలం నిలిచే వ్యవస్థను సృష్టించడం దీని గొప్పతనం. ఆధునిక ప్రాజెక్టులు సంక్లిష్ట యంత్రాలపై ఆధారపడుతున్నప్పుడు, ఇలాంటి సాధారణమైన కానీ సమర్థవంతమైన పరిష్కారాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది.

# బరి తెగించిన విద్యాసంస్థలు

హైదరాబాద్, ఆగస్టు7, ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు.హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ట జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్ఓసి లను కూడా స్క్రూట్ ని చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది. కాలేజీ గుర్తింపు రద్దు అవుతుంది. అందువల్లే కాలేజీ యాజమాన్యాలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డాయి. హైడ్రా రంగనాథ్ కు ఏకంగా టోపీ పెట్టిన ఈ కాలేజీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలేజీ యాజమాన్యాల మీద ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తున్నారు.

## ఏదులాపురంలో మంత్రి పొంగులేటి మార్నింగ్ వాక్




ఖమ్మం శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, ఏదులాపురం మునిసిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులు, కాలనీల్లో ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకొని , పరిష్కారానికిమంత్రి భరోనిచ్చారు.

కొన్ని చోట్ల తాగునీరు సమస్య ఉందని, కరెంట్ తీగల నుండి ప్రమాదం పొంచి ఉన్నాయని, వర్షపు నీటి ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని కాలనీ వాసులు తెలియజేయగా సమస్యలను యుద్ధప్రాధిపతికన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. మంత్రి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని కాంక్షించి ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని అన్నారు.

## 102 మంది మహిళలతో 102 బోనాల సమర్పణ:

హైదరాబాద్:- కొత్తపేట లోని శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు 102 మంది మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సుపై ధరించి ఊరేగింపుగా వెళ్లారు.ఈ వేడుకలు మన ఊరి కట్టుబాట్లను, భక్తిభావాన్ని మరియు తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా సాగాయి.మహిళలందరూ కలిసికట్టుగా పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడం భక్తిపారవశ్యాన్ని, మహిళా సమైక్యతను ప్రతిబింబించింది.తెలుగుదనానికి, భక్తికి అద్దంపట్టే ఇటువంటి ఉత్సవాలు మన సాంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఎంతగానో తోడ్పడతాయి.

# తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు

హైదరాబాద్, ఆగస్టు 7, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది.2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట.తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. వీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది.తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

## మార్కండేయ ఆలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం

హుస్నాబాద్ మార్కండేయ ఆలయంలో స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. తరువాత జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైయారు.చేనేత వస్త్రాలు ప్రోత్సహిస్తామని ,చేనేత వస్త్రాలు ధరిస్తామని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల చెక్కు అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కౌన్సిలర్ లు , మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రమణ , చేనేత సహకార సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కమలం, హస్తం వ్యూహాలు

హైదరాబాద్, ఆగస్టు 7, తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ప్రారంభం కాబోతోంది. హైదరాబాద్?రంగారెడ్డి?మహబూబ్‌నగర్, అలాగే వరంగల్?ఖమ్మం?నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతోంది. రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్ కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల తరహాలో ఉండవు. ప్రతి ఆరేళ్లకు ఒకసారి పాత ఓటర్ల జాబితా రద్దయి కొత్తగా ఫారం-18 ద్వారా ఓటర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ పార్టీ అయితే ముందుగానే తమ అభ్యర్థిని ఖరారు చేస్తుందో, ఆ నాయకుడే సొంత వ్యయంతో, నెట్‌వర్క్‌తో పట్టభద్రులతో ఫారాలు పూర్తి చేయించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఓటర్ల నమోదులో ఆధిక్యత సాధించిన అభ్యర్థికే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి అభ్యర్థుల పోటీ తీవ్రంగా ఉంది. సామ రామ్మోహన్ రెడ్డి వంటి యువ నేతలు పోటీకి రెడీ అవుతున్నారు. మరోవైపు, ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్‌రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది.ఈ మొత్తం సమీకరణాల్లో బీఆర్‌ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్‌ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్‌ఎస్ తరఫున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్‌ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి.

నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్‌సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటముల్ని నిర్ణయించనుంది. రాబోయే మార్చి నాటికి ముగిసే ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఈ ఎన్నికలు కేవలం ఇద్దరు ఎమ్మెల్సీలను ఎన్నుకోవడమే కాకుండా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనపై పట్టభద్రుల తీర్పుగా, బీజేపీ అర్బన్ ఇమేజ్‌కు సవాలుగా, అలాగే బీఆర్‌ఎస్ పుంజుకునేందుకు లభించే అవకాశంగా మారనున్నాయి. ఓటర్ల నమోదు నాటికే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా అడుగులు వేసే పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అనుకోవచ్చు.

## హైదరాబాద్‌లో 'నో టాలరెన్స్' జోన్లు.. ట్రాఫిక్ రద్దీకి చెక్

హైదరాబాద్, ఆగస్టు7, హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడాన్ని అరికట్టేందుకు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను నో టాలరెన్స్ జోన్లుగా ప్రకటించే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఈ జోన్లలో రహదారులపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నియంత్రించడం ద్వారా నగరంలో వాహనాల రాకపోకలను వేగవంతం చేయడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొంటున్నారు.పురపాలక శాఖ ఆదేశాల మేరకు బుధవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధ్యక్షతన హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, హుమ్టా ఎండీ బి. జీవన్‌బాబు, జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని జోనల్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అమలు చేయాల్సిన పలు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రద్దీ ప్రాంతాల్లో ఆధునిక పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. చార్మినార్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ తరహాలో నెక్లెస్ రోడ్‌తో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. దీంతో రహదారులపై అక్రమ పార్కింగ్ తగ్గి ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు.పాదచారుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ పలు కొత్త ప్రతిపాదనలు చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో స్కైవాక్నిర్మించడంతో పాటు బండ్లగూడ ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు రహదారిని విస్తరించి సర్వీస్ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే మెహిదీపట్నం నుంచి పంజాగుట్ట మీదుగా కూకట్‌పల్లి వరకు, మరోవైపు నానల్‌నగర్ నుంచి టోలిచౌకి వరకు రహదారి ఆక్రమణలను తొలగించి పాదచారుల కోసం నిరంతర కాలిబాటలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.ట్రాఫిక్ ప్రమాదాలకు కారణమవుతున్న సమస్యాత్మక యూటర్న్‌ల వద్ద ప్రత్యేక బారికేడ్లు, డివైడర్లను ఏర్పాటు చేసి వాహనాల కదలికలను క్రమబద్ధీకరించనున్నారు. ఉప్పల్ కూడలిలో ఏర్పాటు చేసిన నమూనా తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా స్కైవాక్ లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ప్రతి ప్రధాన రహదారిపై కంట్రోల్డ్ ఆన్-స్ట్రీట్ పార్కింగ్ సదుపాయాలను కల్పించడం ద్వారా పార్కింగ్‌ను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు.నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రద్దీ కూడళ్లలో ఉన్న 11 కేవీ, 33 కేవీ విద్యుత్ లైన్లను దశలవారీగా భూగర్భ కేబుళ్లుగా మార్చే ప్రతిపాదన కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. రహదారి విస్తరణ, పాదచారుల సౌకర్యాలు, పార్కింగ్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేస్తే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలకు తుది ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా అమలు చేపట్టే అవకాశముంది.

## పట్టణకేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర అడిషనల్ సి ఇ ఓ వాసం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ నుఅడిషనల్ సి ఇ ఓ వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ వెంకటాచారి గార్ల ల తో కలిసి పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ స్వర్ణ లత,ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యశాఖ నిఘా

హైదరాబాద్, ఆగస్టు7, మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు.2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు.మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## లెక్క తేలింది...ఎస్ ఐ ఆర్ 56 లక్షల తొలగింపు.. పెండింగ్ లో19 లక్షలు

హైదరాబాద్, ఆగస్టు7, తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో తుది దశకు చేరుకుంది. ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించగా.. మరో 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తిగా ఇతర ప్రాంతాలకు మారినవారు.. చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు, గుర్తించలేని ఓటర్లు.. ఈ తొలగింపు జాబితాలో ఉన్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆగస్ట్ 10లోపు పెండింగ్ ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత లెక్క తేలుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) శరవేగంగా కొనసాగుతోంది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించారు. రాష్ట్రంలోని మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇది సుమారు 16.5 శాతం కావడం గమనార్హం. అయితే ఈ లెక్కలు ఇంకా ఫైనల్ కావని.. మిగిలిన 19 లక్షల ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత ఇందులో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం దాదాపు 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్‌కు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి మొత్తం ఓటర్లలో సుమారు 5.6 శాతం కావడం గమనార్హం. ఈ ఫారాల డేటా నమోదు ప్రక్రియ ఆగస్ట్ 10వ తేదీ లోపు పూర్తికానుందని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ ఓటర్ల వివరాలను పరిశీలించి వారు ఉంటుందో లేక తొలగింపు జాబితాలో చేర్చాలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అందువల్ల తొలగింపు జాబితాలో ఉన్న వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని లేదా తగ్గవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి తొలగింపు కోసం గుర్తించిన ఓటర్లలో అత్యధికంగా.. గతంలో ఉన్న ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిపోయిన ఓటర్లే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఇలా మారిన వారి సంఖ్య సుమారు 34.2 లక్షలు ఉంటుందని.. అంటే రాష్ట్ర మొత్తం ఓటర్లలో సుమారు 10.1 శాతమని తెలుస్తోంది. అదే సమయంలో 8.9 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించారు. మరో 6.3 లక్షల మంది వారు నమోదు చేసిన అడ్రస్‌లలో లేనివారు లేదా గుర్తించలేని వారిగా నమోదు చేశారు. మిగిలిన 6.2 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు లేదా ఇప్పటికే వేరే ప్రాంతంలో నమోదు అయినవారిగా గుర్తించారు.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో సేకరించలేని ఎన్యుమరేషన్ ఫారాలు కూడా భారీ సంఖ్యలో ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని పట్టణ నియోజకవర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఒక రిపోర్ట్ వెల్లడించింది. అదే ప్రాంతంలో డిజిటైజేషన్ కోసం ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫారాల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని చెబుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు మొత్తం ఓటర్లలో 4 వంతులకు పైగా డిజిటైజేషన్ పూర్తి కావడం ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా సాగుతోందని అర్థం అవుతోంది.అయితే ప్రస్తుతం ఉన్న గణాంకాలు తాత్కాలికం మాత్రమేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఆగస్ట్ 10వ తేదీ నాటికి మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి అవుతుందని.. ఆ తర్వాతే తుది జాబితా రెడీ అవుతుందని తెలిపారు. ఆ తర్వాత అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కొనసాగించేలా.. అనర్హులైన నమోదులను తొలగించేలా ఎన్నికల సంఘం తుది చర్యలు చేపట్టనుందని పేర్కొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ఫలారం బండి కార్యక్రమం పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..



ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లోని మెయిన్ రోడ్డు,ఆనంద్ నగర్, మరియు స్వరాజ్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఫలారం బండి కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.అనంతరం భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# స్వదేశీ స్ఫూర్తితో చేనేత రంగానికి అండగా నిలుద్దాం.

## చేనేత సంప్రదాయాన్ని కాపాడుకుందాం జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు

హైద్రాబాద్ ఆగస్ట్ 7;జాతీయ చేనేత దినోత్సవం (National Handloom Day) సందర్భంగా దేశంలోని, ముఖ్యంగా తెలంగాణలోని చేనేత కార్మికులకు, కళాకారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మన దేశ చరిత్రలో స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేసే అత్యంత ప్రాముఖ్యమైన రోజు ఈ జాతీయ చేనేత దినోత్సవమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో లక్షలాది మంది చేనేత కార్మికులు తమ అసమాన చేతి నైపుణ్యంతో అద్భుతమైన వస్త్రాలు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులను తయారు చేస్తూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్నారని కొనియాడారు.



తెలంగాణ నేల చేనేత కళకు నిలయమని, ఇక్కడి నారాయణపేట, కొత్తకోట, గద్వాల, పోచంపల్లి, సిరిసిల్ల వంటి ప్రాంతాలు చేనేతకు ప్రపంచప్రసిద్ధి చెందాయని శ్రీ రాశీచందర్ రావు గుర్తుచేశారు. ఈ ప్రాంతాల్లో తయారయ్యే వస్త్రాలు కేవలం దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో విశేష ఆదరణ, గుర్తింపు పొందుతుండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు పిలుపునిచ్చిన Vocal for Local -- Local to Global స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ మన భారతీయ చేనేత వస్త్రాలను ప్రపంచ స్థాయికి చేర్చేందుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

చేనేత రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, ధరించడం ద్వారా మన చేనేత కుటుంబాల ఉపాధికి కొండంత అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఒక వాట్సాప్ సందేశం... రూ. కోటి నష్టం! సైబర్ మోసాలపై సమాజం అప్రమత్తం కావాలి

## (హెచ్.ప్రతాప్)

హైదరాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఒక సైబర్ మోసం మరోసారి డిజిటల్ నేరాల తీవ్రతను వెలుగులోకి తీసుకొచ్చింది. వార్తాకథనాల ప్రకారం ఒక ప్రైవేట్ సంస్థ ఉద్యోగికి సంస్థ యజమాని పేరుతో వాట్సాప్‌లో అత్యవసర చెల్లింపు చేయాలంటూ సందేశం వచ్చింది. అది నిజమైన ఆదేశమేనని నమ్మిన ఉద్యోగి పేర్కొన్న బ్యాంకు ఖాతాకు రూ.1 కోటి బదిలీ చేశాడు. అనంతరం యజమానిని సంప్రదించగా అలాంటి ఆదేశమే ఇవ్వలేదని తేలడంతో మోసం వెలుగుచూసింది. ఈ ఘటనపై సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ సంఘటన కేవలం ఒక సంస్థకు జరిగిన ఆర్థిక నష్టం మాత్రమే కాదు. నేరస్థులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యక్తుల విశ్వాసాన్నే ఆయుధంగా మార్చుకుంటున్నారనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. వాట్సాప్, ఈ-మెయిల్, సోషల్ మీడియా, కృత్రిమ మేధ ఆధారిత వాయిస్ క్లోనింగ్ వంటి పద్ధతులతో మోసగాళ్లు రోజురోజుకూ కొత్త ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. కేవలం ఒక సందేశం ఆధారంగా భారీ మొత్తాలను బదిలీ చేయడం ఎంత ప్రమాదకరమో ప్రతి సంస్థ, ప్రతి ఉద్యోగి గుర్తించాల్సిన సమయం ఇది.

సైబర్ నేరాలను అరికట్టేందుకు చట్టాల అమలు మరింత కఠినంగా ఉండాలి. భారీ ఆర్థిక మోసాలకు పాల్పడే నిందితులపై వేగవంతమైన దర్యాప్తుతో పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలి. నేరస్థులకు శిక్ష తప్పదనే సందేశం బలంగా వెళ్లినప్పుడే ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడుతుంది.

అదే సమయంలో అవగాహన కూడా అత్యంత కీలకం. ఏ ఆర్థిక లావాదేవీకి ముందు ఫోన్ ద్వారా లేదా ప్రత్యక్షంగా సంబంధిత అధికారిని నిర్ధారించుకోవడం ప్రతి సంస్థలో తప్పనిసరి విధానంగా మారాలి. ఉద్యోగులకు సైబర్ భద్రతపై తరచూ శిక్షణ ఇవ్వడం, ద్వంద్వ ధృవీకరణ విధానాలను అమలు చేయడం, అనుమానాస్పద సందేశాలను వెంటనే సైబర్ క్రైమ్ అధికారులకు తెలియజేయడం వంటి చర్యలు అవసరం.

డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంతటి అవకాశాలను అందిస్తున్నదో, అంతటి ప్రమాదాలను కూడా తీసుకొస్తోంది. ప్రభుత్వం, సంస్థలు, బ్యాంకులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తూ కఠిన చట్టాలు, వేగవంతమైన న్యాయవ్యవస్థ, నిరంతర ప్రజా చైతన్యంతోనే సైబర్ మోసాలపై సమర్థవంతమైన రక్షణ కవచాన్ని నిర్మించగలుగుతాం.

# మాదిగల ఆత్మగౌరవం పరిరక్షనే మాదిగ మహా శక్తి లక్ష్యం మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహాలు




హైద్రాబాద్ ఆగస్ట్ 7 : తుంగతుర్తి నియోజకవర్గంలో చోటుచేసుకున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం మాదిగ మహా శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులుని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ మాదిగ మహా శక్తి అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ప్రతి న్యాయమైన పోరాటంలో మాదిగ మహా శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోడీకి మంగళగిరి చేనేత వస్త్ర బహూకరణ

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్, సానా సతీష్, భాష్యం రామకృష్ణ, మరియు లింగమనేని రమేష్ తదితర ప్రముఖులు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మన సాంప్రదాయ చేనేత కళాకారుల శ్రమను, నైపుణ్యాన్ని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్‌కే తలమానికమైన, అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ప్రసిద్ధ చేనేత వస్త్రాన్ని ప్రధాని మోడీకి వారు స్వయంగా బహూకరించారు. ప్రధానికి ఈ వస్త్రాన్ని అందించడం ద్వారా మంగళగిరి చేనేత వస్త్రాల ప్రాముఖ్యత మరియు మన కళాకారుల ప్రతిభను జాతీయ స్థాయిలో మరోసారి ఘనంగా చాటిచెప్పినట్లయింది. చేనేత

# పి డి ఎస్ యు రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా కే.. పవన్ కుమార్,కే.ఎల్ గణేష్ ఎన్నిక



హైద్రాబాద్ ఆగస్ట్ 7;ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 5 .6 తేదీలలో హైదరాబాద్ కొత్తపేట లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు భవన్లో విజయవంతంగా జరిగాయి. ఈ జనరల్ కౌన్సిల్ లో 21 మందితో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

రాష్ట్ర నూతన అధ్యక్షులు గా కే. పవన్ కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కే.ఎల్ .గణేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పి. సతీష్ (నిజాంబాద్) ఈ ధరణి (రంగారెడ్డి) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎం.బి. వంశి కుమార్ (హైదరాబాద్) బి .పృధ్వి (నిజామాబాద్) రాష్ట్ర కోశాధికారిగా టి. అనిల్ (వనపర్తి) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా. ఇ.విజయ్ కన్నా (హైదరాబాద్ సెంటర్) జి సైదులు (నల్గొండ) జి. ప్రవీణ్ (హైదరాబాద్) డి .ఉషశ్రీ (మహబూబాద్) ఎస్. మనిషా (సిరిసిల్ల) డి.యోచన (రంగారెడ్డి) సంగీత (హైదరాబాద్) విజయ్ (మహబూబ్నగర్) లతో పాటు మరో 6 కో- ఆప్షన్ తో కలిపి 21 మంది తో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా జనరల్ కౌన్సిల్ ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది,1)రాష్ట్ర ప్రభుత్వం 27 వేల పాఠశాలలను 4000 లకు కుదించే ఆలోచనను ఉపసంహరించుకోవాలని, 2)ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని,3)పెండింగు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,4) ఖాళీగా ఉన్న టీచర్ వీజూా,ఐజూా , ఉపాధ్యాయ,లెక్చరర్స్ పోస్టుల ను వెంటనే భర్తీ చేయాలని,5) అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ ,గురుకుల పాఠశాలలకు, కళాశాలలకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని,

6) ప్రభుత్వ యూనివర్సిటీలకు 500 కోట్ల చొప్పున తక్షణమే కేటాయించాలని,ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,7)రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,

8) ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పక్షణమే ప్రారంభించాలని తీర్మానించినట్లూణూఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణPDSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కే.ఎల్ గణేష్ తెలిపారు

# చిన్నారి వైద్యానికి వెస్సో రూ.48 వేల సాయం




హైద్రాబాద్ ఆగస్ట్ 7 ;పుట్టుక తోనే వినికిడి, మూగ సమస్యలతో బాధ పడుతున్న చిన్నారి వైద్యానికి వెస్సో రూ.48 వేల సాయం చేసి దాతృత్వాన్ని చాటుకుంది.

నంద్యాలకు చెందిన గండ్లూరు బాబు ఆచారి (36) ఒక ప్రైవేట్ సంస్థ లో ఉద్యోగికి ఒక కుమారుడు హేమ స్వరూప్ ఆచారి, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరూ పుట్టుక తోనే వినికిడి, మూగ సమస్యలతో బాధ పడుతున్నారు. కుమారుడు పూర్తిగా పుట్టి చెవిటి, మూగ. అతనికి వినికిడి లేదు, మాట్లాడ లేడు. కుమార్తె వినగలిగినా మాట్లాడలేని పరిస్థితిలో ఉంది.

వైద్యుల పరీక్షల అనంతరం, కుమారుడి కి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేస్తే వినికిడి వచ్చి, తద్వారా మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. రెండు చెవులకు శస్త్రచికిత్స చేయడానికి సుమారు 28 లక్షలు ఖర్చవుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఒక చెవికి మాత్రమే ఇంప్లాంట్ చేయించాలని నిర్ణయించగా, దానికి సుమారు ?12 లక్షలు అవసరం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు సుమారు 5.30 లక్షలు మాత్రమే సమకూరాయి. ఇంకా అవసరమైన మొత్తం సమకూరక పోవడం తో మిగిలిన మొత్తం కొరకు కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వెస్సో ట్రస్ట్ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించమని కోరారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో హేమ స్వరూప్ తల్లి గాయత్రి కి 48000 అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఒక చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఆర్థిక సహాయం అందించిన గౌరవ దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# ఫార్మసీ సేవల్లో మరో మైలురాయి -- మహమ్మద్ మతిన్‌కు ఘన సన్మానం



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 7 (ప్రజాబలం ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది నూతన బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ మతిన్‌ను తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఓ.ఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరవింద్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ హిమబిందు సమక్షంలో పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా టి.జి.పి.ఓ.ఏ జిల్లా అధ్యక్షుడు కె. సతీష్, ప్రధాన కార్యదర్శి టి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ, మహమ్మద్ మతిన్‌కు లభించిన పదోన్నతి ఆయన అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపని పేర్కొన్నారు. చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా మరింత బాధ్యతతో పనిచేస్తూ రోగులకు నాణ్యమైన ఔషధ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఫార్మసీ అధికారులు వైద్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇటువంటి పదోన్నతులు ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు సేవాభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్స్ గౌరవ అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షులు రమ్య, శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఉమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, సురేష్, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొని మహమ్మద్ మతిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఫార్మసీ అధికారులు, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ల పదోన్నతుల కోసం కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్‌బాబుకు జిల్లా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# బోగారంలో బ్యాటరీల చోరీ యత్నం భగ్నం...

## ఇద్దరు దొంగల పట్టివేత

మేడ్చల్-మల్కాజ్‌గిరి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని బోగారం గ్రామంలో బ్యాటరీలను చోరీ చేస్తుండగా ఇద్దరు అనుమానిత దొంగలను స్థానికులు, లారీ యజమానులు పట్టుకున్నారు. చోరీకి పాల్పడుతున్న సమయంలో వారిని గుర్తించిన స్థానికులు వెంటనే అడ్డుకుని పట్టుకున్నారు. ఆగ్రహానికి గురైన కొందరు స్థానికులు, లారీ ఓనర్లు దొంగలకు దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న కీసర పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఇద్దరు అనుమానితులను తమ అదుపులోకి తీసుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, చోరీ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో బోగారం గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులు గతంలో కూడా ఇలాంటి చోరీలకు పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# గర్షకుర్తి లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



చొప్పదండి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నేతన్న విగ్రహాన్ని పూలతో అలంకరించి పద్మశాలి నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ మాట్లాడుతూ సమాజంలో నేతాకార్మికులు, పద్మశాలీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. నేతన్న తయారు చేస్తున్న గుడ్డ ఉత్పత్తి ద్వారే ప్రతి వ్యక్తి వస్త్రధారణ ధరించగలుగుతున్నారని అన్నారు. వస్త్రోత్పత్తి వెనుక నేతన్న పడుతున్న శ్రమ విలువ కట్టలేనిదన్నారు. ప్రతి యేటా జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ నేతన్న విలువలను గుర్తు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చిందం రాజమౌళి, గర్శకుర్తి గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రాజేశం, కోశాధికారి చిందం శేఖర్, పద్మశాలి సంఘం మండల నాయకులు చిప్ప చక్రపాణి, అలువాల తిరుపతి, అన్నల్ దాస్ వెంకటాద్రి, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా రాజేశం, చిందం సత్యనారాయణ, కోశాధికారి బొల్లబత్తి నగేష్, గ్రామ కార్మిక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణతోపాటు పద్మశాలి సంఘం, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నాగార్జున హై స్కూల్లో బోనాల సంబరాలు

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని నాగార్జున హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ పాఠశాల నుంచి సమీపంలోని పోచమ్మ దేవాలయం వరకు శోభాయాత్రగా వెళ్లారు. డప్పు చప్పుళ్లు, జైజై ధ్వానాలతో సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది.

పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, విద్యార్థులందరికీ విద్యాభివృద్ధి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం అందరూ తిరిగి నాగార్జున హై స్కూల్కు చేరుకుని బోనాల వేడుకలను ఉత్సాహంగా ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు.

విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది బోనాల వేడుకలను నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో రూ. 8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని, పటాన్ చెరు ను రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం సహించేది లేదని, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.




జమ్మికుంట, ఏఐకేఎస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలనికార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మల్లయ్య, కందే రాజయ్య, నరేష్, తిరుపతి, రమేష్,లు పాల్గొన్నారు..

# నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజాలో చేనేత ఎగ్జిబిషన్ను ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్ మంత్రి సీతక్క శుక్రవారం నాడు నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా లో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతే వ్యవసాయం తర్వాత అధికంగా కష్టపడేది నేతన్నలే. వ్యవసాయం, చేనేత తెలంగాణ ప్రభుత్వానికి రెండు కండ్లు. నేతన్నలకు హృదయపూర్వక జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు. నరుడికి నాగరికత నేర్పింది నేతన్న.. నూలుపోగు నాగరికతకు చిహ్నం. చేనేత కేవలం వృత్తి కాదు.. మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.

ఇందిరమ్మ చీరల ఆర్డర్లతో వేలాది నేత కుటుంబాలకు నిరంతర ఉపాధి. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ వస్త్రాన్ని చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేస్తున్నాం. చేనేత రంగం అభివృద్ధి, సంక్షేమానికి ఇప్పటికే రూ. 1,300 కోట్ల నిధులు ఖర్చు చేశాం. వారం కనీసం రెండు రోజులైనా చేనేత వస్త్రాలు ధరించండి. నేను చేనేత చీరలే ధరిస్తానని అన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ గంగాధర మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మెచినేని నవీన్‌రావు



చొప్పదండి కరీంగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ ముంపు గ్రామ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని గంగాధర మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మెచినేని నవీన్‌రావు విమర్శించారు. ఎన్నికల సమయంలో నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటిస్తామని ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు బహిరంగంగా హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నేటికీ మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, దానిని బీఆర్ఎస్ ప్రేరేపించిందంటూ తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజలకు ఎప్పుడూ వాస్తవ పరిస్థితులను వివరించారని, సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి సాధ్యాసాధ్యాలపై ప్రజలకు స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ నాయకులు అసాధ్యమైన హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. నారాయణపూర్ మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని 33 గ్రామాల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దర్శకుర్తిని మండలంగా చేస్తామని, కుడికాలువ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. లేకపోతే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీస్తారని హెచ్చరించారు. గ్రామసభలో జరిగిన పరిణామాలకు బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన ఆయన, అది పూర్తిగా గ్రామానికి సంబంధించిన అంతర్గత అంశమని తెలిపారు. గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లు తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేను ప్రశ్నించడం సహజమని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున ప్రశ్నించడం బీఆర్ఎస్ బాధ్యతేనని, ప్రభుత్వం హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని నవీన్‌రావు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాన్ని విమర్శించడం వల్ల ప్రభుత్వ వైఫల్యాలు దాచలేరని అన్నారు. బీఆర్ఎస్‌పై నిరాధార ఆరోపణలు, బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన ఆయన, గ్రామ సమస్యలను సున్నితంగా పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని, లేకపోతే ప్రజలే తగిన రాజకీయ తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. చివరగా, నారాయణపూర్ ముంపు గ్రామ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ప్రజలపై కేసులు పెట్టడం కాకుండా వారితో చర్చించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# పల్నాడు జిల్లాలో యువతి మృతదేహం కలకలం



పల్నాడు కారంపూడి మండలం చింతపల్లి శివారు పొలాల్లో యువతి హత్య కలకలం రేపింది. మృతురాలు షేక్ హసీనా అని ప్రాథమిక సమాచారం. చిలకలూరిపేటకు చెందిన షేక్ హసీనా (23) స్థానిక ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఃఎవఇఞ్ష చదువుతున్నట్లు తెలుస్తోంది. ఎప్పటిలాగే కాలేజీకి వెళ్లిన యువతి అనంతరం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. యువతి రెండు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. యువతికి పరిచయం ఉన్న ఓ యువకుడిని విచారించినట్లు తెలుస్తోంది. విచారణలో లభించిన సమాచారం ఆధారంగా కారంపూడి మండలం చింతపల్లి గ్రామ శివారులోని పొలాల్లో పోలీసులు యువతి మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఘటన స్థలంలోకి మీడియా ప్రతినిధులను పోలీసులు అనుమతించలేదని సమాచారం. యువతి మృతికి గల కారణాలు ఏమిటి.. ఆమె అక్కడికి ఎలా చేరుకుంది.. ఈ ఘటన వెనుక ఎవరైనా ఉన్నారా

# ఆటో బ్యాటరీ చోరీ కేసును ఛేదించిన జోగిపేట పోలీసులు

## నలుగురు నిందితుల అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :జోగిపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్193/2026, భారతీయ న్యాయ సహిత (బి ఎన్ ఎస్) సెక్షన్లు 331(4), 305 కింద నమోదైన ఇంటి చోరీ కేసును జోగిపేట పోలీసులు ఛేదించి, నలుగురు నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. 04-08-2026 రాత్రి సమయంలో అందోల్ మండలం, డాకూర్ గ్రామానికి చెందిన పశువుల షెడ్ ప్రహరీ గేటు తాళాన్ని పగులగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితులు, అక్కడ పార్క్ చేసి ఉన్న యూ-07-ఖూ-7236 నంబర్ గల ఆటోను దొంగిలించేందుకు ప్రయత్నించారు. ఆటోను తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో, అందులోని, సుమారు రూ. 5,000, విలువైన ఆటో బ్యాటరీని చోరీ చేసి, పరారయ్యారు. బాధితుడు షేక్ మహబూబ్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు జోగిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, 06-08-2026 తెల్లవారుజామున పోలీసులు పటిష్ట వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐ,గిరి శ్రీకాంత్, పీసీ అరవింద్ రాథోడ్,మరియు హెచ్‌జీ, సురేష్,తలేల్మ, గ్రామం సమీపంలోఅనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక ఆటోను, ఆపి తనిఖీ



చేశారు. ఆటోకు ముందు, వెనుక భాగాల్లో ఉన్న నంబర్ ప్లేట్లు గుర్తుపట్టకుండా ఉండే విధంగా బురద పూసి ఉన్నట్లు గుర్తించారు, అనంతరం అందులో ఉన్న నలుగురిని విచారించగా, వారు సదరు నేరాన్ని చేసినట్లు అంగీకరించారు.

అరెస్టు చేసిన నిందితులు:
మహమ్మద్ గౌస్ పాషా, (ఏ-1) -- అంబర్‌పేట్, హైదరాబాద్,మహమ్మద్ షఫీ అహ్మద్ (ఏ-2) -- ఫలక్‌నుమా,హైదరాబాద్,
మహమ్మద్ జమీలుద్దీన్ (ఏ-3) -- స్వస్థలం రంజోల్ గ్రామం, జహీరాబాద్, మండలం
బాగ్లీ మైనొద్దీన్, (ఏ-4) -- స్వస్థలం భూత్‌కూర్ గ్రామం, వట్‌పల్లి,మండలం

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నవస్తువులు:రూ. 5,000 విలువైన చోరీకి గురైన ఆటో బ్యాటరీ,ఒక ఇనుప రాడ్డు,ఒక స్క్రూడ్రైవర్,నేరానికి ఉపయోగించిన ఆటో నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్లు,దర్యాప్తులో ఏ-1, ఏ-3 మరియు ఏ-4లు పాత నేరస్థులు (హ్యాబిట్యుయల్‌ఆఫెండర్స్ ) అని, వీరిపై హైదరాబాద్, సైబరాబాద్, మరియు సంగారెడ్డి, జిల్లాల పరిధిలో పలు ఆస్తి నేరాల కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడైంది. అలాగే మిగతా నిందితులపై కూడా ఇతర కేసులు ఉన్నట్లు ప్రాథమిక విచారణలోతెలిసింది. అని జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అనిల్ కుమార్,సంగారెడ్డి జిల్లా, ప్రెస్ నోట్ విడుదల చేశారు.

# సంగారెడ్డి జిల్లా అభివృద్ధిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష

## జోగిపేట ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ ఘటనపై మంత్రి ఆగ్రహం


**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఈ నెల 15న సీఎం రేవంత్ రెడ్డి,సంగారెడ్డి పర్యటన - కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన జిల్లా అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో వైద్య ఆరోగ్యం, విద్య, తాగునీరు, సంక్షేమ శాఖల పనితీరుపై మంత్రి సమీక్షించారు.వైద్య ఆరోగ్య శాఖ సంగారెడ్డి జిల్లాలో వైద్య సేవలను బలోపేతం చేయాలని ఆదేశించారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ ఘటనపై ( డి సి హెచ్ ఎస్ ), సూపరింటెండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంకోల్, సింగీతం( పి హెచ్ సి )లను






వెంటనే ప్రారంభించాలని, బర్దిపూర్, సుల్తాన్ పూర్, నేరడిగుంట, (పీ హెచ్ సి) ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ, పటాన్ చెరు సూపర్ స్పెషాలిటీ, జహీరాబాద్( ఎం సి హెచ్) లను త్వరలోప్రారంభించాలని సూచించారు. విద్యాశాఖ జిల్లాలో 1.30 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కంది, పటాన్ చెరు, సంగారెడ్డి మండలాల్లో బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నట్లు ( డిఇఓ ) తెలిపారు. అన్ని పాఠశాలలు, హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్ల వసతిమెరుగుపరచాలన్నారు.తాగునీరు:మంజీరా, సింగూరు,ప్రాజెక్టుల నీటిమట్టంపై ఆరా తీశారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలోని 1700 కి పైగా గ్రామాలు, 9 మున్సిపాలిటీలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డులు: ఈ నెల 15న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికిఅధికారులు సిద్ధం కావాలనిమంత్రిఆదేశించారు, ,ఈసమావేశంలో, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్యాధికారి లలిత దేవి, జిల్లా విద్యాధికారి రోహిణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్యూటీకి డుమ్మా కొట్టి తనకు బదులు ప్రైవేట్ వ్యక్తిని తన స్థానంలో పెట్టిన,డాక్టర్ కె.రమేశ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :జోగిపేట ఏరియా హాస్పిటల్‌లో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా ( జనరల్ మెడిసిన్ )పని చేస్తున్న డాక్టర్ కె.రమేశ్,ఈ నెల 5న, నైట్ డ్యూటీలో తనకు బదులు ప్రైవేటు వ్యక్తిని కూర్చొబెట్టిన రమేశ్,ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,
తక్షణమే విచారణ జరపాలని, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తును, ఆదేశించిన మంత్రి,డాక్టర్ కె.రమేశ్ పై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేల్చిన విచారణ కమిటీ,తక్షణమే డాక్టర్ కె.రమేశ్‌నుసస్పెండ్ చేస్తూ, ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం,రమేశ్‌కు బదులు ఆయన స్థానంలో కూర్చున్న వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన ఆరోగ్యశాఖ,
రమేశ్,స్థానంలో విధులు నిర్వహించిన ప్రైవేట్ వ్యక్తి వివరాలు సమర్పించాలని సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించిన ప్రభుత్వం, హాస్పిటల్ సుపరింటెండెంట్‌పైన శాఖపరమైన చర్యలు.....



## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన రాయల రాము



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:**తెలంగాణ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గం బిఎల్ఎ ఇంచార్జ్ రాయల రాము మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం మంత్రి సీతక్క ఇటీవలే నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని బిఎల్ఎ ఇన్చార్జిగా విజయవంతంగా నడిపించినందుకు రాయల రామును ప్రత్యేకంగా అభినందించారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరై ,నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాల నందు జరిగిన నిరసన ప్రదర్శనలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీని ప్రకటించాలని, పెండింగ్ డీఏలను,బిల్లులను విడుదల చేయాలని, సక్రమంగా హెల్త్ కార్డులను అమలు చేయాలని, గురుకుల,కేజీబీవీ, యుఅర్ఎస్,మోడల్ స్కూల్స్,ఎయిడెడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, టిఆర్టి ల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు నష్టదాయకంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరారు.ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్ మూడ్ పుల్లయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి కే.శ్యామల, ఎం.చంద్రరావు, పి.శ్రీనివాస్, వి.రమేష్, బి.సింగ్య, జే. నాగేశ్వరరావు, బి.సక్రాం, డి. వెంకటరమణ, హర్యానాయక్,ఉషశ్రీ, నలిని,కపూర్య,వీరు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఒట్టే జానయ్య యాదవ్ ఆచూకీ తెలపండి
### - తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి

వట్టే జానయ్య యాదవ్ ఆచూకీ తెలియజేయాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో బీసీల పట్ల తీవ్ర వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవుల పట్ల రాజకీయ వేధింపులు కొనసాగుతున్నాయని అన్నారు.జానయ్య తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కానీ ఇలా వేధింపులకు గురి చేయటం ఏమిటని ప్రశ్నించారు. అగ్రకులాలకు చెందిన రైస్ మిల్లర్ల పట్ల ప్రభుత్వం ఇదే తీరులో వ్యవహరిస్తుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జానయ్య ఆచూకీ చెప్పాలా పోలీస్ శాఖను ఆదేశించాలని డిమాండ్ చేశారు.

# దిగ్వాల్ అండర్‌పాస్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశం



**జహీరాబాద్, ఆగస్టు 7 ప్రజాబలం ప్రతినిధి:** కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను ప్రజల అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేసి, పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలిసి అధికారులతో అండర్‌పాస్ నిర్మాణంపై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం దిగ్వాల్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. జాతీయ రహదారి దాటే సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రమాదాలపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, డిజైన్‌ను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక ప్రతిపాదనలు, డిజైన్‌ను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై రోడ్డు దాటే సమయంలో ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితమైన రాకపోకలు కల్పించడంలో అండర్‌పాస్ కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. దిగ్వాల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా అండర్‌పాస్ నిర్మాణ ప్రక్రియను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ ఎంపీపీ బొగ్గల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహగౌడ్, సర్పంచ్ సోహెల్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కరణ్‌రాజ్, దిగ్వాల్ నాయకులు విఠల్‌రెడ్డి, ముద్దసిర్, జుబేర్, జావేద్, వినోద్, షాహిద్, అశోక్, పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన -- నాచారం సీఐ దనుంజయ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 7:** మాదకద్రవ్యాలకు యువత పూర్తిగా దూరంగా ఉండడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నాచారం పోలీస్ స్టేషన్ సీఐ దనుంజయ్ సూచించారు.

మల్లాపూర్‌లోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్--1 గురుబెల్లి సోమశంకర్ సునీల్ బాబు ఆధ్వర్యంలో, ఎస్–ఎస్ఎస్ యువసేన సహకారంతో నాచారం పోలీసులు శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ భద్రత, మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ దనుంజయ్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వేగ పరిమితులను పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మైబెల్లి మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని, మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో సుమారు 120 నుంచి 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసు అధికారులతో పరస్పర చర్చ నిర్వహించి సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, మహిళల భద్రత తదితర అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మామిడాల సంతోష్ రెడ్డి, బాలరాజ్, కపర సాయి, గురు, అక్షంత్ పడాల, జోషిత్ యాదవ్, రామ్ పుప్పాల, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సీట్ల పంపిణీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 7** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈరోజు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కొత్తపల్లిలోని బాలాజీ చేనేత సహకార సంఘాన్ని సందర్శించి కార్మికులకు స్వీట్లను పంపిణీ చేశారు. అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాజేంద్రశీ విద్యార్థులు చేనేత కార్మికులకు చేనేత దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కొక్కుల రాజేంద్రశీ చేనేత రంగ ప్రాముఖ్యతను స్వాతంత్ర ఉద్యమ కాలంలో చేనేత రంగం పోషించిన పాత్రను వివరించారు. ప్రస్తుతం చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను మరియు చేనేత కార్మికుల యొక్క సాంఘిక ఆర్థిక స్థితిగతులను వివరించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సంపత్, మేనేజర్ సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవీ నివారణ సేవలను మరింత బలోపేతం చేయాలి -- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 7:** ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం కింద హెచ్‌ఐవీ నివారణ, నియంత్రణ, పరీక్షలు, చికిత్స సేవలను మరింత బలోపేతం చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం అమలుపై అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న హెచ్‌ఐవీ నివారణ, నియంత్రణ, పరీక్షలు, చికిత్స సేవల పురోగతిని సమీక్షించారు.

హెచ్‌ఐవీ నియంత్రణలో 95--95--99 లక్ష్యాల సాధన రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్‌ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మంది తమ హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకునేలా చేయడం మొదటి లక్ష్యమని, హెచ్‌ఐవీ నిర్ధారణ పొందిన వారిలో 95 శాతం మందిని వైరస్ నిరోధక చికిత్సలో చేర్చడం రెండో లక్ష్యమని వివరించారు. చికిత్స పొందుతున్న వారిలో 99 శాతం మందిలో వైరస్ వృద్ధిని నియంత్రించే స్థాయిని సాధించడం చివరి లక్ష్యమని తెలిపారు.

జిల్లాలో హెచ్‌ఐవీ పరీక్షల సేవలను మరింత బలోపేతం చేసి, వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే గుర్తించాలని సూచించారు. హెచ్‌ఐవీ నిర్ధారణ అయిన వారిని సకాలంలో చికిత్స కేంద్రాలకు అనుసంధానం చేసి, చికిత్స నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




వైరస్ పరిమాణ పరీక్షలు, తదుపరి పర్యవేక్షణ సేవలు, హెచ్‌ఐవీతో జీవిస్తున్న వారికి అవసరమైన సమగ్ర సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

సమీకృత సలహా మరియు పరీక్షా కేంద్రాలు, వైరస్ నిరోధక చికిత్స కేంద్రాలు, జిల్లా హెచ్‌ఐవీ సంరక్షణ విభాగం ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తరించి బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమ లక్ష్యాలను సాధించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, ఆరోగ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాను 'సక్షమ్' కేటగిరీ నుంచి 'సురక్షిత్' కేటగిరీకి తీసుకువచ్చేందుకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం, ఆరోగ్య శాఖ, చికిత్సా కేంద్రాలు, భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా నిరంతర కృషి చేయాలని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్‌ఐవీ నియంత్రణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, 95--95--99 లక్ష్యాలను నిర్ణీత గడువులో విజయవంతంగా సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాను 'సురక్షిత్' కేటగిరీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి డా. వై. శ్రీదేవి, కార్యక్రమ నిర్వాహకుడు ఎం. సంజీవ్, జిల్లా పర్యవేక్షణ అధికారి కె. గణేష్, సలహాదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంజీవ్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాడె మోసి నివాళులర్పించిన నాయకులు



జహీరాబాద్: జరాసంగం మండలం బిడెకన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంజీవ్ మృతిపట్ల జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయానికి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సంజీవ్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంజీవ్ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# పట్లూర్ లో బోనాల పండుగ సంబరాల్లో గ్రామ పెద్దలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో మూడు రోజుల బోనాల పండుగ సంబరాల్లో గ్రామ పెద్దలు యువకులు పండగ ఘనంగా జరుపుకుంటున్న టు తెలిపారు అమ్మవారి ఆలయం ముందు పూజలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి మందిరాన్ని పచ్చ తోరణాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ఊరు పెద్దలంతా పండుగ సంబరాల్లో పాల్గొన్నట్టు తెలిపారు మూడు రోజుల పండుగలు గ్రామ పెద్దలు నాయకులు యువకులు అమ్మలు అక్కలు చిన్నలు పెద్దలు ప్రతి ఒక్కరు బోనాల పండుగలో పాల్గొని సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని గ్రామ పెద్దలు కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతికూరి పండుగల పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ప్రతి ఒక్కరు కూడా దైవచింత కలిగి ఉండాలని గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తపరిచినట్టు తెలిపారు

# రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 50 సెంట్రల్ లైటింగ్ పోల్స్ ప్రారంభం

బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో చెన్నంపల్లి మెట్ట రోడ్డు ఎన్‌జీఓ కాలనీలో ప్రజలకు మెరుగైన రహదారి వెలుతురు కల్పించేందుకు రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 50 సెంట్రల్ లైటింగ్ పోల్స్ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో చెన్నంపల్లి మెట్ట రోడ్డులో 20 సెంట్రల్ లైటింగ్ పోల్స్, ఎన్‌జీఓ కాలనీలో 30 సెంట్రల్ లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయగా, మొత్తం 50 సెంట్రల్ లైటింగ్ పోల్స్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, బద్వేల్ ఒ స్పెషల్ ఆఫీసర్ ఎ. చంద్రమోహన్ , డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఒ బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగానే ఈ సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ లైటింగ్ వల్ల రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందడంతో పాటు రహదారి భద్రత పెరిగి, వాహనదారులు, పాదచారులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల విస్తరణకు బద్వేల్ పురపాలక సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో ఘనంగా మాక్ ఎలక్షన్.




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:** పెనుబల్లి టేకులపల్లిమండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో సాంఘిక అధ్యాపకుల ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కొరకు నమూనా ఎన్నికల నిర్వహణ చేయడం జరిగింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయడం, ప్రాక్టికల్ అనుభవం పెంపొందించడం జరిగింది. అనంతరం ఎన్నికల ఫలితాలు కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని సివిక్స్ అధ్యాపకులు శ్రీ రాంప్రసాద్ కామర్స్ అధ్యాపకులు శ్రీమతి నాగమణి, ఎకనామిక్స్ అధ్యాపకులు శ్రీమతి శ్రీదేవి, సోషల్ ఉపాధ్యాయులు రాంబాబులుతదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ టి.బి. రూపస్‌లి మార్గదర్శనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# వైరా మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తా

## మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆరో వార్డులో అభివృద్ధి పనులు పరిశీలన

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 ప్రజాబలం:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులువేగంగాకొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ 6వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ పనులకు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కాపు చంద్రకళ మాట్లాడుతూ 20 వార్డుల్లో కూడా 20 కోట్లతో అభివృద్ధి పనులకుశ్రీకారశీచుడుతున్నామని అందులో భాగంగా ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు కు ఎస్టిమేషన్ జరగబోతున్నాయని వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపించటమే ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు





ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బోనాల పండుగ

## -- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, ఆగస్టు 7:** తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢమాసంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించే రాష్ట్ర పండుగ బోనాలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

కలెక్టరేట్‌లోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల నృత్యాలు, డప్పు వాయిద్యాల మధ్య అధికారులు, సిబ్బంది బోనాలను కలెక్టరేట్ నుంచి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

మహిళా సిబ్బంది అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొంది, జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హరిత ఆంధ్రప్రదేశ్ మిషన్‌లో భాగంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, ఆగస్టు 7: హరిత ఆంధ్రప్రదేశ్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "మానవ జీవితానికి మొక్కలు అత్యంత అవసరం. మొక్కల ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా పరిరక్షించబడుతుంది. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలి" అని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) రమణమూర్తి, ఎస్‌బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ సుంకరయ్య, ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, నగరంపాలెం సీఐ మునిపల్లి రాజేష్, ఆర్ఐలు కృష్ణయ్య, శ్రీహరి రెడ్డి, కేబీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలను విజయవంతం చేయాలంటే ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 07:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా వేంసూర్ గ్రామంలో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.డి. ఫకృద్దీన్ మాట్లాడుతూ, పుట్టిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, ఆ తర్వాత పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.

తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి సహజసిద్ధంగా లభిస్తాయని, తల్లిపాలు శిశువును అనేక అంటువ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా తల్లి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.డి. ఫకృద్దీన్ మాట్లాడుతూ, తల్లిపాలే బిడ్డకు తొలి టీకా తొలి పోషకాహారం తొలి రక్షణ. ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన బిడ్డ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి ప్రోత్సహించాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెల్లి నరసింహాస్వామి, 12వ వార్డు సభ్యుడు పిల్లి రమణ, నక్క శ్యాంబాబు, ఎస్‌కే వలి, కొట్టె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com